# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 18, మార్చి 2024 | 16 పేజీలు


## నేడు జగిత్యాలకు ప్రధాని నరేంద్రమోడీ రాక

- విజయ సంకల్ప బహిరంగ సభకు తరలి రావాలి

- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్



2లో...

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాలలో సోమవారం జరిగే ప్రధానమంత్రి నరేంద్రమోడీ బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు.



### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 31

సహర్

ఉ॥ 05 : 09



2 లో..

# పసుపు ధర పైపైకి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎండనకా,వాననక అరుగాలం శ్రమిస్తున్న పసుపు రైతులకు పసుపు ధర అంచనాలకు మించి ధర పెరగడంతో పసుపు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పసుపు పంట ఎక్కువగా సాగు చేసేవారు నేడు పసుపు పంట వేయని రైతులు ధర ఎక్కువ పలకడంతో ఈ సంవత్సరం పంట సాగుచేస్తే ఎంతో లాభాలు వచ్చేవని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

- సాంగ్లీ మార్కెట్లో రూ.18,900/– పలికిన ధర
- కేంద్రం ఎగుమతులు పెంచి దిగుమతుల తగ్గింపుతోనే పసుపు డిమాండ్
- గతంలో పసుపు 30 టన్నులు దిగుమతి నేడు 16 టన్నులు మాత్రమే దిగుమతి
- గత ఐదేళ్లలో దేశంలో లక్షన్నరపైగా పెరిగిన పసుపు సాగు విస్తీర్ణం
- ధర క్వింటాలుకు రూ.20వేల పైనే పెరుగుతుందని అంచనా
- రైతులు వచ్చే సంవత్సరం పసుపు పంట సాగుపై ఆసక్తి
- పసుపు వ్యాపారులు, రైతులలో ఆనందం



2 లో..

# నేటి నుంచి పది పరీక్షలు

**సిరిసిల్ల బ్యూరో, మార్చి 17, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధమైంది. సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు జిల్లా విద్యా శాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. జిల్లాలోని 35 పరీక్ష కేంద్రాల్లో అధికారులు పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. పదో తరగతి పరీక్షలకు మొత్తం 6475 మంది విద్యార్థులు హాజరు కానుండగా ఇందులో బాలురు 3080, బాలికలు 3395 మంది పరీక్షలు రాయనున్నారు.

- సర్వం సిద్ధం చేసిన అధికారులు
- జిల్లాలో 35 పరీక్ష కేంద్రాలు
- పరీక్షలు రాయనున్న 6,475 మంది విద్యార్థులు
- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు
- పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు గంట ముందే చేరుకోవాలి

## సింగరేణి ఆర్జీ 1ను సందర్శించిన అడిషనల్ కోల్ సెక్రటరీ, సిఅండ్ఎండి



2లో...

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి ఆర్జీ 1 ఏరియాను మినిస్ట్రీ ఆఫ్ కోల్ అడిషనల్ సెక్రటరీ విస్మిత తేజ్ ఐఆర్ఎస్, సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం ఐఆర్ఎస్‌తో కలిసి ఆదివారం సందర్శించారు. ఓసిపి 5 ప్రాజెక్ట్‌ను సందర్శించగా, ముఖ్య అతిథుల చేతులమీదుగా ముందుగా మొక్కలు నాటారు.

## నిజాం రాజు గోప్పోడు అనేవాళ్ళకు
# రజాకార్ సినిమా చూపించాలి

- ఎంపీ బండి సంజయ్ కుమార్

2లో...

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: నిజాం రాజు గోప్పోడు అనే వాళ్ళకు కట్టేసి రజాకార్ సినిమా చూపించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సంచలన వాఖ్యలు చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మమత థియేటర్‌లో రజాకార్ సినిమా యూనిట్ సభ్యులతో కలిసి ఆయన చిత్రాన్ని వీక్షించిన, అనంతరం మీడియాతో మాట్లాడారు.



# నేటి నుంచి పది పరీక్షలు

మొదటి పేజీ తరువాయి..

పరీక్షా కేంద్రాల్లో డ్యూయల్ డెస్కులు, తాగునీరు, టాయిలెట్స్, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్స్ తదితర సౌకర్యాలు కల్పించారు. జిల్లాలో 35 పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. కుసుమ రామయ్య జడ్పీ హైస్కూల్ (బాలుర) సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ వెంకంపేట, సిరిసిల్ల, విజ్ఞాన వర్ధిని హైస్కూల్ సిరిసిల్ల, సిద్ధార్థ ఇంగ్లీషు మీడియం పత్తిపాక వీధి సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ అంబేద్కర్‌నగర్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ నెహ్రూనగర్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) తంగళపల్లి, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ తంగళపల్లి, జడ్పీ హైస్కూల్ చందుర్తి, జడ్పీ హైస్కూల్ రుద్రంగి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇల్లంతకుంట, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) ఇల్లంతకుంట, జడ్పీ హైస్కూల్ గాలిపెల్లి, జడ్పీ హైస్కూల్ జిల్లెల్ల, జడ్పీ హైస్కూల్ లింగన్నపేట, ప్రభుత్వ హైస్కూల్ వేములవాడ, ప్రభుత్వ జూనియర్ కళాశాల వేములవాడ, గౌతం మోడల్ స్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్ (బాలికల) వేములవాడ, కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్ వేములవాడ, హంసిని హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్ (బాలురు) గంభీరావుపేట, జడ్పీ హైస్కూల్ (బాలికల) గంభీరావుపేట, జడ్పీ హైస్కూల్ (బాలుర) ముస్తాబాద్, జడ్పీ హైస్కూల్ (బాలికల) ముస్తాబాద్, జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట (వొకేషనల్), విజ్ఞాన్ ఇంగ్లీషు మీడియం ఎల్లారెడ్డిపేట, జడ్పీ హైస్కూల్ వీర్నపల్లి (వొకేషనల్), టిఎస్ మోడల్ స్కూల్ కోనరావుపేట, జడ్పీ హైస్కూల్ కోనరావుపేట (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ దర్మారం, జడ్పీ హైస్కూల్ విలాసాగర్ గ్రామాల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జిరాక్స్ దుకాణాలు మూసివేయనున్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని అధికారులు తెలిపారు. చీఫ్ సూపరిండెంట్ గదుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. పరీక్షల పర్యవేక్షణకు ఆయా శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేశారు. చీఫ్ సూపరిండెంట్‌లు 35, డిపార్ట్ మెంటల్ అధికారులు 35, రూట్ ఆఫీసర్లు 8 మంది, వెహికల్ ఇంచార్జి, సిట్టింగ్ స్క్వాడ్స్ ఐదుగురు, ఫ్లయింగ్ స్క్వాడ్ రెండు బృందాలు, 372 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ఐదు మానిటరింగ్ బృందాలు రోజు రెండు మండలాల్లో పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తాయి. పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో హైదరాబాద్‌లో 94414 40849 హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు అలాగే వారి తల్లిదండ్రులు పరీక్షలకు సంబంధించి సందేహాలుంటే ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చు. గంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు.

**పరీక్ష కేంద్రల్లో అన్ని ఏర్పాట్లు - జిల్లా విద్యాధికారి రమేశ్ కుమార్**



జిల్లాలో పరీక్ష కేంద్రాల్లో పరీక్ష రాసే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా విద్యాధికారి రమేశ్ కుమార్ తెలిపారు. పరీక్ష సమయానికి కంటే ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవలన్నారు. విద్యార్థులు ఒత్తిడి గురి కాకుండ ప్రశాంతంగా పరీక్షలు రాసుకోవాలన్నారు. మొత్తం జిల్లాలో 6475 మది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన వెల్లడించారు.

## నిజాం రాజు గోప్పోడు అనేవాళ్ళకు
# రజాకార్ సినిమా చూపించాలి

- ఎంపీ బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** నిజాం రాజు గోప్పోడు అనే వాళ్ళకు కట్టేసి రజాకార్ సినిమా చూపించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సంచలన వాఖ్యలు చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మమత థియేటర్‌లో రజాకార్ సినిమా యూనిట్ సభ్యులతో కలిసి ఆయన చిత్రాన్ని వీక్షించిన, అనంతరం మీడియాతో మాట్లాడారు.. నిజాం తరహా పాలన రాకూడదని అనుకునేవాళ్లంతా కచ్చితంగా రజాకార్ సినిమా చూడాలన్నారు. ముస్లింలకు మతపరంగా రిజర్వేషన్లు కల్పించాలని అనుకునేవాళ్లంతా ఈ సినిమా చూసి బుద్ది తెచ్చుకోవాలని ఆరోపించారు. చాకలి ఐలమ్మ తెగువ, గుండ్రంపల్లి పోరాటాలను కళ్ళకు కట్టినట్లు రజాకార్ సినిమాలో చూపించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ, ప్రతి హిందువు తప్పకుండా సినిమా చూడాలన్నారు. రజాకార్ సినిమాను చూసిన ప్రతి ఒక్కరూ సినిమాపై ట్వీట్ చేయాలని పిలుపునిచ్చారు. పాతబస్తీలోని చార్మినార్ వద్ద ఓవైసీ సహా రజాకార్ల వారసులందరికీ అక్కడే ఈ సినిమా చూపించాలన్నారు. తెలంగాణ ప్రజల తెగువ, నిజాం నియంతృత్వం, రజాకార్ల రాక్షసత్వాన్ని కళ్ళకి కట్టినట్లు చూపించిన దర్శక, నిర్మాత, నటీనటులుకు, సంజయ్ ధన్యవాదాలు తెలిపారు.

# పసుపు ధర పైపైకి

మొదటి పేజీ తరువాయి..

జగిత్యాల జిల్లాలో 20 మండలాలు ఉండగా ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మెట్‌పల్లి, కథలాపూర్, మేడిపల్లి, జగిత్యాల రూరల్, గొల్లపల్లి మండలాలు పసుపు ఎక్కువగా సాగుచేస్తూ ఉంటారు. ఈ సంవత్సరం సుమారు 9 వేల ఎకరాల్లో పసుపు సాగు చేసినట్లు తెలిసింది. అప్పుడప్పుడో 2011లో పదహారు వేలు దాటిన పసుపు ధర ఇప్పుడు ఆల్ టైం రికార్డులను బద్దలు కొట్టింది. గత వారం రోజుల క్రితం నిజామాబాద్ మార్కెట్ యార్డులో పసుపు ధర క్వింటాలుకు రికార్డు స్థాయిలో 17,011 పలకడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వెల్గూర్ మండలం అంక్సాపూర్ గ్రామానికి చెందిన పోదోళ్ల రాజు రైతుకు సాంగ్లీ మార్కెట్‌లో 17,503 ధర పలకగా, నిన్న అదే గ్రామానికి చెందిన పాశప్ప మహేష్ అనే రైతుకు అదే మార్కెట్‌లో 18,900 ధర పలకడం విశేషం. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహబూబ్‌నగర్ సమావేశంలో ప్రధానిమోడీ తెలంగాణ రాష్ట్రానికి పసుపు బోర్డు ప్రకటన మంజూరు చేయించడం, వెంటనే క్యాబినెట్‌లో ఆమోదం తెలపడం, పసుపు బోర్డుకు సంబంధించి గెజిట్ కూడా విడుదలవడం తెలిసిందే. ఈ ప్రకటన తో పసుపు ధరలు గత ఏడాదితో పోల్చుకుంటే ఒక్కసారిగా పెరిగాయి. పసుపు సాగు విస్తీర్ణం గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా పెరిగింది. 2018-19లో 6,46,947 ఎకరాలు సాగు కాగా, 2022-23 లో 8,04,259 ఎకరాలకు సాగు విస్తీర్ణం పెరిగింది. గత ఐదేళ్లలో 1,57,312 ఎకరాల పెరిగినప్పటికీ పసుపు ధరలు మాత్రం అమాంతంగా పెరుగుతున్నాయి. గత పది సంవత్సరాల నుండి పసుపు ధరలు హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ గతంలో ఎన్నడూ కనీసం 6-7 వేల ధర మించలేదు. కానీ గత నాలుగేళ్లలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు కారణంగా పసుపు ధరలు పెరుగుతున్నాయని అధికారులు వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. దీనికి మరింత బలాన్ని చేకూర్చే విధంగా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2018-19లో పసుపు ఎగుమతులు 1,33,600 టన్నులు కాగా, 2022-23 నాటికి ఇది 1,70,085 టన్నులకు చేరింది. ఒకవైపు కేంద్రం ఎగుమతులను ప్రోత్సహిస్తూనే, పసుపు దిగుమతులను క్రమ క్రమంగా తగ్గించింది. 2018-19 లో 30,578 టన్నుల పసుపు దిగుమతి చేసుకోగా 2022-23 నాటికి దిగుమతులను 16,769 టన్నులకు తగ్గించింది. కాగా నిజాంబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేయడంతో ఈ సంవత్సరం జగిత్యాల జిల్లాతో పాటు చుట్టుప్రక్కల జిల్లాలలో రైతులు పసుపు పంట ఎక్కువగా సాగుచేసే అవకాశాలు ఉన్నాయి. అందులో భాగంగానే ఇప్పటినుండే రైతులు పసుపు విత్తనపు కొమ్మును కొనుగోలు చేసి భద్రపరుచుకుంటున్నారు.





**పసుపు బోర్డు ఏర్పాటుతో పెరిగిన డిమాండ్**

**పసుపు ఎగుమతి పెంచడం దిగుమతి తగ్గించడంతో పెరిగిన ధరలు**

**ధర్మపురి అరవింద్, ఎంపి నిజామాబాద్**



ప్రస్తుత ధరలపై నిజాంబాద్ ఎంపి అరవింద్ స్పందిస్తూ, మునుపెన్నడూ లేనటువంటి విధంగా పసుపు ధరలు మార్కెట్‌లో ఉండడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, క్వింటాళు పసుపు ధరలు 20,000 కల్పించే విధంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. వన్ డిస్ట్రిక్ వన్ ప్రాడక్ట్ కింద కేంద్రం నిజామాబాద్ జిల్లాకు పసుపును ఎంపిక చేయడం, రాష్ట్రానికి పసుపు బోర్డు మంజూరుచేయడం, ఎగుమతులను పెంచి, దిగుమతులను సగానికి తగ్గించడం, స్పైస్ బోర్డుతో పనిచేయించడం, తదితర కారణాల వల్ల పసుపుకు మంచి ధర లభిస్తుందన్నారు. ప్రస్తుత ధరలను కూడా 20,000/- పలికే విధంగా చేసి తమ రికార్డును తామే తిరగరాస్తామన్నారు. గతంలో పనిచేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు పసుపు రైతులను నట్టేట ముంచాయని, సేంద్రియ ఎరువుల ధరలు, కూలీ ఖర్చులు మహారాష్ట్రతో పోల్చుకుంటే మూడింతలు ఉండడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించలేక, వేలాదిమంది యువ రైతులు గల్ఫ్ దేశాలలకు వలస వెళ్లడం తదితర కారణాల వల్ల జిల్లాలో సాగు విస్తీర్ణం తగ్గిందని కానీ దేశీయంగా మాత్రం సాగు విస్తీర్ణం పెరిగిందని తెలిపారు.

**ఇతర దేశాలకు ఎగుమతి**

**పంట సాగు తగ్గడంతోనే పసుపుకు డిమాండ్**

**02.కొలగాని రాం కిషన్,రైతు వెల్లుర్ల మం,జి. జగిత్యాల**



కేంద్ర ప్రభుత్వం ఇతర దేశాలకు, రాష్ట్రాలకు ఎగుమతి చేయడంతోనే పసుపు ధర ఎక్కువగా ఉన్నదని, గత 13 సంవత్సరాల నుండి పసుపు ధర చాలా తక్కువగా ఉన్నదని దీంతో రైతులు మన జిల్లాలో పంట సాగు తక్కువగా ఉన్నదని దీంతో రైతులు మన జిల్లాలో పంట సాగు తక్కువగా వేయడంతో పంట దిగుబడి లేక ధర ఎక్కువగా ఉన్నదని వచ్చే సంవత్సరం రైతులు పసుపు పంట సాగు ఎక్కువగా చేస్తారని విత్తనపు కొమ్ము రైతులు కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు.

## సింగరేణి ఆర్జీ 1ను సందర్శించిన
# అడిషనల్ కోల్ సెక్రటరీ, సిఅండ్ఎండి

మొదటి పేజీ తరువాయి..

అనంతరం క్వారీ వ్యూపాయింట్‌ను సందర్శించి, ఓసిపికి సంబంధించి మ్యాప్‌ల ద్వారా క్వారీలోని అండర్ గ్రౌండ్ గ్యారీలలో పని స్థలాల్లో జరుగుతున్న పనిని తెలుసుకున్నారు. భవిష్యత్‌లో చేపట్టబోతున్న ప్రణాళికలు, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సంబంధించి వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఓసిపి 5 ప్రాజెక్ట్ క్వారీ పని ప్రదేశాలకు కోల్‌బెంచ్‌లు, ఫైర్ ఫైటింగ్ విధానం గురించి చర్చించారు. ఈ సందర్భంగా సిఅండ్ఎండి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు కంపెనీ చేపడుతున్న ప్రణాళికలు, రక్షణ పట్ల తీసుకుంటున్న జాగ్రత్త చర్యలు, కంపెనీలో చేపడుతున్న సాంకేతికత, రానున్న రోజుల్లో కంపెనీలో చేపడుతున్న నూతన ఆవిష్కరణలు, తదితర విషయాలను అడిషనల్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ కోల్‌కు వివరించారు. వారి వెంట డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎన్‌వికె శ్రీనివాస్, ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ 2 జిఎం ఎల్.వి.సూర్యనారాయణ, ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్ రావు, ఎపిఎ జిఎం కె.వెంకటేశ్వర్లు, ఎస్ఓటూజిఎం రాంమోహన్, పిఓ చంద్రశేఖర్, మెనేజర్ అనిల్ గబాలే, సేఫ్టీ అధికారి శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, ఇతర అధికారులున్నారు.

## నేడు జగిత్యాలకు ప్రధాని నరేంద్రమోడీ రాక

మొదటి పేజీ తరువాయి..

శనివారం జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపు గీత విద్యాలయం ఆవరణలోని గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సభ వేదిక ఏర్పాట్లను పరిశీలించిన ఎంపి ధర్మపురి అరవింద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్ పార్లమెంట్‌లను కలిపి జగిత్యాల వేదికగా ప్రధాని మోడీ విజయ సంకల్ప బహిరంగ సభ ఈనెల 18 సోమవారం ఉదయం 10 గంటలకు జరగనుందని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సభకు సుమారు 50 వేల మంది రానున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన నాయకులు జగిత్యాల జిల్లాకు రావడం జిల్లా ప్రజల అదృష్టమని సభకు ప్రజలు, బీజేపి నాయకులు, మోడీ అభిమానులు తరలివచ్చి, విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎంపి అరవింద్ వెంట జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణరావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి పార్లమెంట్ నియోజకవర్గం తదితరులు ఉన్నారు.



## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య



గొల్లపల్లి,ప్రభాతవార్త : మండలంలోని రాఘవపట్నంలో యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఎస్సై సతీష్ కథనం మేరకు రాఘవపట్నం గ్రామానికి చెందిన సంఘ శ్రీనివాస్ దుబాయ్‌కు వెళ్లి ఈ మధ్య తిరిగి వచ్చాడు. ఈ మధ్య తన పెళ్లి ప్రస్తావన ఇంట్లో తల్లికి చెప్పారు. ఇంకోసారి దుబాయ్ వెళ్లివస్తే బాగుంటుందని ఆర్థికంగా బాగుటుందని తల్లి సూచించగా మనస్థాపానికి గురైన శ్రీనివాస్ శనివారం పురుగుల మందు తాగాడు. బాధితులు కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడి తల్లి రాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

## మినిస్ట్రీ ఆఫ్ కోల్ అడిషనల్ సెక్రటరీకి వినతి



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త. సింగరేణి ఓసిపి 3 సిహెచ్‌పిని ఆదివారం సందర్శించిన మినిస్ట్రీ ఆఫ్ కోల్ అడిషనల్ సెక్రటరీ విస్మిత తేజస్, సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌ను ఏఐటియుసి ఆర్జీ 2 బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిహెచ్‌పి కార్మికుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఆర్జీ 2 ఓసిపి 3లో చాలా రోజులుగా ఫైర్ కోల్ నియంత్రణలో విఫలమవుతున్నారని, దాని వల్ల సిహెచ్‌పిలో విపరీతమైన డస్ట్, ఫైర్, పొగ కారణంగా కార్మికులు గుండె, శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నారని, వెంటనే వాటర్ పాండ్స్‌ను ఏర్పాటు చేసి, ఫైర్ కోల్ ఫాండ్స్‌లో పోసి లిఫ్ట్ చేయడం ద్వారా దుమ్మును అరికట్టగలుగుతామని, యుద్ధప్రాతిపదికన పాండ్స్ ఏర్పాటుకు ఆదేశాలను ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఓసిపి 3 ఫైలెట్ క్వారీలో ఆర్‌విఆర్ కంపెనీకి కాంట్రాక్ట్ ఇస్తే వారు సరిగా ఓబి తీయకపోవడం వలన గ్యాలరీలు ఓపెన్ అయి నిప్పు అంటుకొని కోల్ విపరీతంగా మండటం వలన సంస్థకు ఆర్థికంగా నష్టంతోపాటు పర్యావరణానికి కూడా హానీ జరుగుతుందని, కాంట్రాక్ట్ కంపెనీ ఆర్‌విఆర్‌పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా పలు సమస్యలపై ఈ వినతి ద్వారా విన్నవించారు. వినతి అందించిన వారిలో యూనియన్ ఉపాధ్యక్షులు అన్నారావు, సహాయ కార్యదర్శి సాంబ శివ రావు, ఫిట్ కార్యదర్శి సెగ్గెం శంకర్, సహాయ కార్యదర్శి అల్లి రమేష్, నాయకులు మహేందర్, కిషోర్, రాజ్‌కుమార్, సమ్మయ్య, రాకేష్ తదితరులున్నారు.

# జంపన్నవాగులో మునిగి భక్తుడు దుర్మరణం

### కొత్తూరు కాజ్వేపై చెక్‌డ్యాం నీళ్లల్లో దుర్ఘటన
### హైద్రాబాద్ అడ్వకేట్ కాలనీకు చెందిన వడ్డెర వ్యక్తిగా గుర్తింపు
### తాడ్వాయి పోలీసు కానిస్టేబుళ్ల సాహసం ఎంతో గొప్పది



మేడారం, ప్రభాతవార్త : మేడారం దైవదర్శనానికి వచ్చిన హైద్రాబాద్‌కు చెందిన భక్తుడు జంపన్నవాగులో మునిగి దుర్మరణం చెందాడు. హైద్రాబాద్‌లోని అడ్వకేట్ కాలనీకు చెందిన వడ్డెర కులస్థుడు దైవదర్శనానికి మేడారం వచ్చాడు. కొత్తూరు కాజ్వే సమీపంలోని చెట్ల కింద దిగారు. ఆడవాళ్ళు వంటవార్పు చేసే క్రమంలో జంపన్నవాగులో స్నానాలు చేసేందుకు రాపాని రాజు అనే వ్యక్తి చెక్‌డ్యాం వద్ద నీళ్లల్లోకి దిగినట్లు తెలుస్తోంది. లోతు బాగా ఉండటంతో ఈత రాక మునిగి గల్లంతయ్యారు. ఆచూకీ లభించక కుటుంబసభ్యులు వెళ్ళిపోయారు. జాతర అనంతరం భక్తుల రద్దీ తగ్గింది. సమాచారం తెలుసుకున్న తాడ్వాయి పోలీసులు ఏఎస్సై చింత నారాయణ, ఇద్దరు కానిస్టేబుల్‌లు నీలకంఠేశ్వరన్, వెంకటేశ్వరరావు నీళ్లల్లో మునిగి లోతున్నప్పటికి సాహసం చేశారు. ఇద్దరికి తోడుగా కన్నెపెల్లి గ్రామస్తుడు గొంది నర్సింగారావు, ముగ్గురు కలిసి నీళ్లలో దిగి వెతకసాగారు. మృతదేహాన్ని బయటకు తీసుకువచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం ఆసుపత్రికి తరలించారు. హైద్రాబాద్ కాలనీలో రియలేస్టేట్ ఆఫీసులో ఆఫీస్ బాయ్‌గా పనిచేస్తున్నాడని కుటుంబసభ్యులు పోలీసులకు తెలిపారు. మృతునికి ఇంకా వివాహం కాలేదని తండ్రి హనుమంతు తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

-ఇద్దరు కానిస్టేబుళ్ల సాహసాన్ని అభినందించిన జిల్లా పోలీసు అధికారులు జంపన్నవాగులో భక్తుడు మృతిచెందగా ఇద్దరు కానిస్టేబుళ్ళ సాహసం చేసి కన్నెపెల్లి గ్రామస్తుడి సహయంతో మృతదేహాన్ని బయటకు తీసారు. జంపన్నవాగులో బాగా లోతు ఉన్నప్పటికి ప్రాణాపాయం అని తెలిసినప్పటికి మృతదేహాన్ని భుజాల మీదకు ఎత్తుకుని వాగులో ఈత ఈదుకుంటూ ఒడ్డుకు చేర్చారు. ఈ విషయం జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు తెలిసింది. కానిస్టేబుళ్ళ సాహసాన్ని కన్నెపెల్లి యువకుడు గొంది నర్సింగారావు కృషిని అభినందనీయమని అన్నారు. పోలీసులు ఎక్కడ సమస్య ఉన్నా అక్కడికి వెళ్ళి సమస్యలు పరిష్కరించడం, ప్రజలకు సేవలందించడం, సమాజంలో ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. తాడ్వాయి, పస్ర పోలీసులు చేస్తున్న సేవలు ఎంతగానో గొప్పగా ఉన్నాయని అన్నారు. ములుగు జిల్లాలోని పోలీసులను ఆదర్శంగా తీసుకుని సేవలందించాలని ప్రజల్లో పేరు తెచ్చుకోవడం మంచి విషయమని అన్నారు. అదేవిధంగా ఊరట్టం వాగులో భక్తుడు మృతిచెందితే ములుగు సీఎస్ఐ విభాగానికి సీఐ అనుముల శ్రీనివాస్, నలుగురు కానిస్టేబుల్ పూజారి రమేష్, సాంబయ్య, ఆర్మీ రమేష్, మరొక ఇద్దరు కానిస్టేబుల్‌లు వాగులో నుంచి మృతదేహాన్ని కావడికి కట్టి గుట్టరాళ్ళ మీద నుంచి కాలినడకన కావడి మోస్తూ ఊరట్టం చేరుకున్నారు. అక్కడ అంబులెన్స్ ద్వారా ములుగు ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం సమాజంలో గొప్ప విషయం అని అన్నారు. అంత దూరం నుంచి కావడిలో మోసుకు రావడం అంటే సాహసం ఎవ్వరూ చేయలేరని, కానీ సేవలందించిన పోలీసు అధికారి, నలుగురు కానిస్టేబుళ్ళను జిల్లా శబరీష్ అభినందించారు. ఈ విషయం తెలిసిన మంత్రి సీతక్క కూడాపోలీసుల సేవలను కొనియాడారు.

## సరోజిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా కేంద్రంలోని జంబిగద్దె సమీపంలో ఏర్పాటు చేసిన సరోజిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొల్లపల్లి రవికుమార్,ఆసుపత్రి నిర్వాహకులు పన్నీర్ సతీష్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

### తాటిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడి మృతి



వేములవాడ రూరల్, ప్రభాత వార్త: వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామానికి చెందిన పొన్నం పర్శయ్య (51) అనే గీత కార్మికుడు ఆదివారం ప్రమాదవశాత్తు తాటిచెట్టు నుంచి పడి మృతి చెందాడు. ఆయన మృతితో గ్రామంలో విషాదం నెలకొనగా, మృతుని కుటుంబ సభ్యులు కన్నీరు... మున్నీరుగా విలపిస్తున్నారు. వేములవాడ ఏరియా ఆసుపత్రి వైద్యులు పొన్నం పర్శయ్య మృతి చెందినట్లు నిర్ధారించి, పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు. గత కొన్ని సంవత్సరాలుగా కులవృత్తి ఉపాధితోనే పర్శయ్య జీవిస్తున్నాడని, ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని తోటి గీత కార్మికులు కోరారు.



### అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న
## ట్రాక్టర్ పట్టివేత

గార్ల, మార్చి17 ప్రభాతవార్త: ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్న సంఘటన మండలంలో ఆదివారం జరిగింది. ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ సిబ్బందితో చంద్రగిరి క్రాస్‌రోడ్డులో పెట్రోలింగ్ చేస్తుండగా ఇసుక ట్రాక్టర్ తారాసపడటంతో ఆపి విచారించగా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా చంద్రగిరి సమీపంలోని చలివాగు నుండి ఇసుకను తోడి అక్రమ రవాణా చేస్తున్నట్లు రుజువైందని తెలిపారు. ఇసుకట్రాక్టర్‌ను సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం, సదరు వ్యక్తి రామారావుపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో ఎక్కడైన ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణాకు పాల్పిడితే చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోబడుతాయని ఎస్సై హెచ్చరించారు.

## 8 లీటర్ల గుడుంబా పట్టివేత

### ఒకరిపై కేసు నమోదు

చిట్యాల, ప్రభాతవార్త మండలంలోని చల్లగరిగ గ్రామంలో నిషేధిత గుడుంబాను విక్రయిస్తున్న ఓదెల మొగిలి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దాఖాన్ తెలిపారు. మండలంలోని బావుసింగ్ పల్లి గ్రామానికి చెందిన అజ్మీర శ్రీనివాస్ వద్ద తక్కువ ధరకు గుడుంబాను విక్రయించి చల్లగరిగా గ్రామంలో ఎక్కువ ధరకు విక్రయిస్తూంటాడని తెలిపారు. పెట్రోలింగ్ చేస్తూండగా సమాచారం మేరకు దాడులు జరిపి ఎనిమిది లీటర్ల గుడుంబాను పట్టుకొని మొగిలి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు. దాడులో హెడ్ కానిస్టేబుల్ సురేందర్, కానిస్టేబుల్స్ నవీన్, అస్లాం జానీ, సిబ్బంది పాల్గొన్నారు.


IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT AT: HYDERABAD.
O.S.No. 1256 of 2021

Between:
Union Bank of India,
(A Govt. of India undertaking)
[formerly] Andhra Bank Credit card Division rep. by its, Senior Manager Koti, Sultan Bazar, Hyderabad.
...Plaintiff.

And
Smt. Bhagyavathi, W/o Mr. S.D.James, Aged about 58 yrs,Occ: Govt Service, H.no. 6-5-97,Vidyanagar, Sircilla - 505301.
Or
Smt. Bhagyavathi, W/o Mr. S.D.James, H.No.8-79, Nizamabad village, Mondal Konaraopet, Karimnagar District.
Or
Smt. Bhagyavathi, W/o Mr. S.D.James, Head Nurse RNRM, Medical & Health Dept, Area Hospital, Sircilla, Karimnagar District.
..Defendant.

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No. 1256 of 2021 on the file of Hon'ble IX Junior Civil Judge, City Civil Court. Hyderabad against you for recovery of due amount of Rs. 3,41,702.91 pertaining to your credit card no. 4373-7820-1125.1000. You are therefore directed to appear in person or through Advocate on 28.3.2024 at 10.30a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.
[AS PER THE COURT ORDER]

M.V.Nagaraj.
V.V.S.Annaram
Counsel for Plaintiffs.
H. No. 1-1-336/18,
Chikkadapalli,Hyderabad.
Ce11:98496-66587

## కవిత అరెస్ట్ ఎన్నికల డ్రామా

### -యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అఖిల్

ఇబ్రహీంపట్నం, మార్చి 17, ప్రభాతవార్త:-



ఎమ్మెల్సీ కవిత అరెస్టు ఒక డ్రామా ఇది ముమ్మాటికి ఎన్నికల స్టంటే అని ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అఖిల్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు బిజేపి పార్టీ అవినీతిపై చర్యలు తీసుకున్నామన్న పేరు సంపాదించుకొని ఓట్లు పొందాలని బిజేపి ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపిచారు. ఇదిలా ఉంటే అన్యాయంగా ఆడబిడ్డను అరెస్టు చేశారన్న సానుభూతితో ఓట్లు సంపాదించాలని టిఆర్ఎస్ పార్టీ చూస్తున్నదని రాజకాయంగా కాంగ్రెస్‌ను దొంగ దెబ్బ కొట్టాలని బిఆర్ఎస్. బీజేపీల చూస్తున్నాయని ఆయన ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయిలో ఉండే కార్యకర్తల నుంచి పడితే గాంధీ భవన్లో ఉండే పెద్ద నాయకుల వరక కవిత అరెస్ట్ పై ప్రెస్‌మీట్‌ల ద్వారా సోషల్ మీడియా ద్వారా కేవలం బీజేపి, టిఆర్ఎస్ కలిసి ఆడుతున్న పెద్దా డ్రామా అని ప్రజల్లోకి గట్టిగా తీసుకెళ్ళాలని ఆయన కోరారు. నిజంగా అరెస్ట్ చేసేది ఉంటే ఎప్పుడే చెయ్యాలి, అధి కూడా పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే సమయంలో రెండు పార్టీలకు ఇన్ఫర్మేషన్ ఉందని, మన కాంగ్రెస్ పార్టీ 17 లేదా 14 సీట్లు గెలుస్తుంది అని అందుకే ఆ రెండు పార్టీలు రాజకీయ డ్రామా షురూ అయిందని పేర్కొన్నారు. ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల పైన పాలన పైన దృష్టి పెట్టారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పూర్తి మద్దతులిచ్చి, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు బారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ఆయన దీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా దక్షిణామూర్తి హోమం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్న దృష్ట్యా పట్టణంలోని అతిపురాతమైన ఆలయం శ్రీమహదేవస్వామి ఆలయంలో విద్యార్థులు పరీక్షల్లో ఒత్తిడికి గురికాకుండా ఉత్తమ ఫలితాలు పొందడానికి గణపతి, వాగ్దేవి సహిత దక్షినా హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భరద్వాజ్ శర్మ మాట్లాడుతూ విద్యాదవతి వినయం అన్నట్టుగా విద్య ఉంటేనే వినయంగా ఉండి ప్రతి విషయాన్ని అవగాహన చేసుకొని పరిపక్వత వస్తుందన్నారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని హోమానిన నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు పిట్టల నరేష్, ట్రస్మా నాయకులు బ్రహ్మన్నగారి శంకర్‌శర్మ, బండి మహదేవ్, దీపక్, ఆలయ సభ్యులు గెల్లె శ్రీనివాస్, రాచమడుగు శ్రీనివాస్‌రావు, మ ంచాల జగన్, ఆడెపు శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

రాయికల్, ప్రభాతవార్త

మండలంలోని వడ్డెలింగాపూర్ గ్రామానికి చెందిన ఈదుల లక్ష్మణ్‌కుమార్ గత అనేక సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో ఉండి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహించారు. పార్టీలో అనుకున్నంత ప్రాధాన్యత దక్కకపోవడంతో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పాలన తీరు నచ్చి ఎమె ్మల్సీ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రజలను ఆదుకుంటున్న తీరు సంక్షేమ పథకాలు ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు కాంగ్రెస్ పార్టీతోనే రానున్న తెలంగాణ భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని, పేదలకు న్యాయం జరుగుతుందన్నారు.



## ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే లక్ష్యంగా ఉద్యమిస్తాం

కోరుట్ల, ప్రభాతవార్త




ప్రజాస్వామ్య విలువలు, లౌకిక సూత్రాలను కట్టుబడి శాంతి, సామరస్యం, సమానత్వాన్ని కాపాడానికి ఆవిర్భవించిన పౌర సమాజ సంస్థ ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి అని భావ సారూప్యత కలిగిన మేధావులు, ప్రజాస్వామ్యవాదులు కలిసి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిక్షించుకోడానికి ఉద్యమిద్దామని సమితి నిజామాబాద్ జిల్లా కన్వీనర్ డాక్టర్ రవీంద్రనాథ్ సూరి అన్నారు. స్థానిక సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ అధ్యతన జరిగిన సమావేశంలో డాక్టర్ రవీంద్రనాథ్ సూరి మాట్లాడుతూ కుల, మత, భాషల పరంగా విద్వేషాలు రెచ్చగొట్టే వారికి ఓటు ద్వారా సరైన బుద్ధి చెప్పాలన్నారు. మన సమాజ భవిష్యత్తును కాపాడుతూ నవ సమాజ నిర్మాణానికి దోహదపడాలన్నారు.

**డాక్టరేట్ అవార్డు గ్రహీత భాస్కర్‌కు సన్మానం**

ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి నాయకులు, సామాజిక ఉద్యమనేత పేట భాస్కర్ ఇటీవల డాక్టర్ అవార్డు పొందారు. కాగా అవార్డు గ్రహీత పేట భాస్కర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ షేక్ హుస్సేన్, నాయకులు చెన్న విశ్వనాథం, చింత భూమేశ్వర్, ఎండి.ఇలియాస్‌ఖాన్, మహ్మద్ షేక్, రాస భూమయ్య, సుతారి రాములు, పిట్టల నారాయణ, మహ్మద్‌షేక్, రాంబాబు, జావిద్, మధు, రాజేష్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న అంబారిపేట్ గ్రామస్తులు

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని అంబారిపేట్ గ్రామంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన మర్క చంద్రయ్య మరణించారు. చంద్రయ్య కుటుంబానికి తినడానికి, ఉండడానికి స్థోమత లేదని పరిస్థితుల్లో కుటుంబ పెద్ద మరణించడంతో నిలువ నీడ లేని పరిస్థితి నెలకొంది. దీంతో గమనించిన యువకులు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబానికి అండగా ఉంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగారపు చిన్నయ్య, దయ్య ప్రశాంత్, మంద అంజయ్య, నరేష్, రాకేష్, జలేందర్, రాజు, యంగిస్తాన్ యూత్, విజేత యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరీ పట్ల హర్షం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




పట్టణం లోని షాదీఖానా అభివృద్ధి కోసం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సూచనల మేరకు తెలంగాణ ప్రభుత్వం రూ. 38లక్షలు మంజూరీ చేసింది. ఇట్టి నిధుల మంజూరీకి కృషి చేసిన జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని మైనార్టీ నాయకులు మహమ్మద్ జలీల్, మహమ్మద్ ఇలియాస్, అబ్దుల్ గఫార్, అబ్దుల ముజీబ్, అబ్దుల్ కరీం, అబ్దుల్ కాసి, ఎండి.ముజాహిద్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా షాదీఖానా అభివృద్ధి పనుల కోసం పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదన్నారు. నిధుల మంజూరీ టప్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.




## ప్రమాదవశాత్తు నీటిలో షాక్ తగిలి అక్కడికక్కడే మృతి

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని సంగెం గ్రామానికి చెందిన చిన్నరాయుడు (34) అనే వ్యక్తి తోటి వారితో కలిసి అదివారం గ్రామశివారు వాగులో విద్యుత్ తీగలు వేసి చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు నీటిలో పడగా షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.చిన్నరాయుడుకు భార్య,ఇద్దరు కూతుర్లు,ఇద్దరు కుమారులు ఉన్నారు.విషయం తెలిసిన పొలిసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.బంధువుల ఫీర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పొలిసులు తెలిపారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులో అదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.స్థానికుల పోలిసుల వివరాల ప్రకారం వెంకటాపూర్ శివారులో అగిఉన్న లారీని జగిత్యాల నుండి కోరుట్ల వైపు ద్విచక్ర వాహనంపై వెళ్ళుతున్నా వెంకటేష్,శ్రీకాంత్,వేణు ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందాగ మరో వ్యక్తిని అస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు.పోలిసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహలను పోస్టుమార్టం నిమిత్తం కోరుట్ల ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. మృతులు అంధ్రప్రదేశ్ చెందిన వారిగా గుర్తించారు.

## నూతన గౌడ సంఘానికి సన్మానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని మోహన్‌రావుపేట గ్రామ శ్రీరామ పంక్షన్ హాల్‌లో గౌడ సంఘం నూతన కార్యవర్గనికి సన్మానం ఈ మేరకు నూతన అధ్యక్షుడిగా గుండవేణి రాజలింగం,ఉపాధ్యక్షుడిగా గుండవేణి రమేష్, కార్యవర్గ సభ్యులు గుండవేణి గణేష్,సింగం ఖాసీం,పోన్నం శ్రీను, గుండవేణి మహేష్‌లను మాజీ సర్పంచ్ సరికెల్లా మాల్లారెడ్డి అధ్యర్వంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాడూరి ప్రసాద్,పూదరి నర్సయ్య, పల్లెర్ల రాకేష్,బలుగం రాయమల్లు, సరికెల్లా సోంబాబు,మారంపెల్లి నవీన్,పూదరి నరేష్,తదితరులు పాల్గొన్నారు.



# సంగీత,నాటక అకాడమీ చైర్మన్‌గా పుంజాల అలేఖ్య నియామకం హర్షణీయం

**తెలంగాణ మున్నూరుకాపు సంఘం సెక్రటరీ జెనరల్ హరి అశోక్‌కుమార్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

తెలుగు విశ్వవిద్యాలయంలో నృత్య బోధకురాలిగా వేలాదిమందికి నృత్య శిక్షణ ఇచ్చిన,తొలి మహిళా తెలుగు మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ హోదా అందుకున్న పుంజాల అలేఖ్యను తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్మన్‌గా నియామకం రావడం పట్ల తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర సెక్రెటరీ జెనెరల్ హరి అశోక్‌కుమార్ తమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొమురెడ్డి విజయ్ ఆజాద్ రాష్ట్ర,జిల్లాల కార్యవర్గాల తరపున అభినందనలు తెలిపారు. ఆదివారం పటెండ్ల వాడలో పుప్పాల నారాయణ,హరి నర్సయ్య పటేల్ స్మారక భవన్‌లో పుంజాల అలేఖ్య నియామకం పట్ల సంఘ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ మాజీ కేంద్ర మంత్రి పుంజాల శివశంకర్ మహనీయుడి తనయుడు ప్రముఖ సామాజిక వేత్త బిసి కులాల అభివృద్ధికి కృషి చేస్తున్న డాక్టర్ పుంజాల వినయ్‌కుమార్ సతీమణి పుంజాల అలేఖ్యకు నృత్య రంగంలో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జితో జాతీయ అవార్డు పొందిన అలేఖ్యకు సంగీత,నాటక అకాడమీ చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పుప్పాల గంగాధర్, పి.హన్మంత్‌రెడ్డి, బండారి విజయ్,తాడెపు రమణ,అడపా గంగారాం, వొద్నాల జగన్,క్యాస రఘునందన్‌రెడ్డి, మారిశెట్టి అశోక్,హరి రవీందర్, పుప్పాల నర్సింగారావు, దిండిగాల విట్టల్,పుప్పాల కిశోర్‌కుమార్ ,కొండెంగారి శ్రీధర్,మనోహర్ పటేల్,పుప్పాల విజయ,గంగం జలజ,తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల వార్త

# కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసం ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరికలు.జగిత్యాల రూరల్ రఘురాములకోట గ్రామ మహిళలు కాంగ్రెస్ పార్టీ అమలుచేస్తున్న 6 గ్యారంటీ పథకాలకు ఆకర్షితులు అయి కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీ మా అందరికీ కరెంటు బిల్ లేకుండా చేసింది అని ఈనెల కరెంటుబిల్ మాకు ఎవరికీ రాలేదు అని కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని కాంగ్రెస్ పార్టీలోనే ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ మునీందర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ రమ్యలక్ష్మణ్,మాజీ ఉపసర్పంచ్ మోహన్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ధర్మయ్య,మాజీ వార్డు మెంబర్ రాజశేఖర్‌రెడ్డి,తదితరులు ఉన్నారు.

# ప్రధానమంత్రి సభను విజయవంతం చేయాలి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారీ విజయ సంకల్ప బహిరంగ సభ విజయవంతం చేయాలని భారత్ సురక్ష సమితి నాయకులు పేర్కొన్నారు.భారత్ సురక్ష సమితి నాయకులు ఆదివారం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ నేడు 18వ తేది సోమవారం ఉదయం 10 గంటలకు మాన్యశ్రీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ జగిత్యాల జిల్లా కేంద్రానికి వస్తున్న నేపథ్యంలో ఈ సభకు తరలివెళ్లాలని మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ గెలుపు తథ్యమని దానిలో భాగంగా పెద్దపల్లి,కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించి ప్రధాని నరేంద్రమోడీకి కానుకగా దేశంలో గెలవబోయే లోక్ సభ స్థానాలలో మన రెండు స్థానాలు కూడా తప్పకుండా బారీ మెజార్టీతో గెలుస్తామని ఆశిస్తూ నరేంద్రమోడీజీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొందామని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యాయులు ఎసిఎస్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం,వేముల పోచమల్లు,నారెండుల శ్రీనివాస్,బస్శెట్టి దుబ్బరాజం,ఎడమల వెంకన్న,గాదాసు భూమన్న,కొత్తకొండ బాలాన్న తదితరులు పాల్గొన్నారు.

# వృద్దాశ్రమానికి ముస్లిం విద్యార్థులు రూ.5 వేలు విరాళం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జిల్లా కేంద్రంలోని గుట్ట రాజేశ్వరస్వామి ఆలయం ప్రక్కన వున్న శివగాయత్రి అనాథ ఆశ్రమానికి పట్టణంలోని ప్రభుత్వ పోర్ట్ హైస్కూల్‌లో చదువుతున్న ఉర్దూ మీడియం 8వ తరగతి విద్యార్థులు రూ.5 వేలు విరాళం ఇచ్చినట్లు ఆశ్రమ నిర్వాహకులు సూరజ్ శివశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థుల పాఠ్యాంశంలో భాగంగా శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహ్మద్ సమీరొద్దీన్‌తో పాటుగా విద్యార్థులు ఆశ్రమాన్ని సందర్శించి రూ.5 వేలు అందజేసి,వృద్దులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్బంగా విద్యార్థుల్లో చిన్న వయస్సు లోనే సేవాభావం ఉండటం హర్షణీయం అని విద్యార్థులను ఆశ్రమ నిర్వాహకులు సూరజ్ శివశంకర్ అభినందించారు.నవమాసాలు మోసి,కనిపెంచిన తల్లిదండ్రులను రోడ్డుపై వదిలేసిపోతున్న ఈరోజుల్లో అనాథలను చేరదీసి ఆలనాపాలనా చూసుకుంటున్న ఆశ్రమ నిర్వాహకులు సూరజ్ శివశంకర్‌ను ఉపాధ్యాయులు ప్రశంసించారు. అస్మా కౌసర్, ఖాసియా,ఫాతిమాలతో పాటు 8వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల అభివృద్దే కాంగ్రెస్ లక్ష్యం

**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు**

**రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలి**

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**కాంగ్రెస్‌లో చేరిన చింతలూరు ఒడ్డెలింగాపూర్ బిఆర్‌ఎస్ నాయకులు**

**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



బడుగు బలహీన వర్గాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీ రాయికల్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి ఈదుల లక్ష్మణ్,చింతలూర్‌కు చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు కండ్లపల్లి నర్సయ్య,కదుర్ల నర్సయ్య,కదుర్ల వెంకటి,కండ్లపల్లి ఎల్లయ్య,గొండి కళ్యాణ్,ముక్కెర నర్సయ్య,కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్బంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు,నాయకులు సమిష్టిగా కృషిచేయాలని దిశా నిర్దేశం చేశారు.కార్యక్రమంలో నాగుల మహేష్,మొగ్గాద్ సాయి,సుతరి రంజిత్,ఉపసర్పంచ్ కొడిపెల్లి ఆంజనేయులు,బానోత్ రమేష్‌నాయక్,అల్లాల అంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మాల కార్పొరేషన్ ఏర్పాటు శుభ పరిణామం

*భీమారం,ప్రభాతవార్త :*



మాల కులస్తుల ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం మాల ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం శుభపరిణామం అని భీమారం మాల మహానాడు మండల అధ్యక్షులు బక్కురి నరేష్ అన్నారు.మాల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ఏర్పాటు అయిన పదేళ్లలో కెసిఆర్ రజాకార్ల పాలన సాగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో రేవంత్‌రెడ్డికి నేతృత్వంలో సామాజిక దిశగా అడుగులు పడుతున్నాయన్నారు.మాల ఉప కులాల కార్పొరేషన్ ద్వారా నిజమైన అర్హులకు పేదవారికి లబ్ది చేకూరుతుందని సంతోషం వ్యక్తం చేశారు.

# ఎఆర్‌పిపి ద్వారా విద్యార్థులకు ఉచిత ఫోన్ ఇన్

**పది విద్యార్థులకు ఒత్తిడి తొలిగే సూత్రాలివే**

**డా.అట్ల శ్రీనివాస్‌రెడ్డి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు చదివిన మేరకు రాయగలమన్న నమ్మకమే పరీక్షా భయానికి విరుగుడు తాము చదివిన విషయాలు పరీక్షలో వస్తాయో రావో అనే ఆలోచనే పరీక్షా భయానికి మూల కారణమని జాతీయ అధ్యక్షుడు ఎఆర్‌పిపి ఇండియా డా.అట్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.పదవ తరగతి పరీక్షలు నేటి నుంచి మొదలవుతున్న సందర్బంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు.వెంటాడుతున్న పరీక్షల భయాన్ని తప్పించుకునేందుకు విద్యార్థులు తప్పటడుగులు వేస్తున్నారని తెలిపారు.నేను చదివిన మేరకు ఏం ఇచ్చినా రాయగలను అని అనుకుంటూ పరీక్షలకు వెళితే బాగా రాయగలరన్నారు.నేను నేర్చుకున్న మేరకు పరీక్షల్లో ఏ ప్రశ్నలు ఇచ్చినా సమాధానాలు రాయగలను.తెలియనివి ఇచ్చినప్పుడు బాధపడనూ అని మనసుకు పలుసూచనలు ఇచ్చుకోవాలన్నారు.ఇతరులతో పోటీ పడాల్సిన పనిలేదని,మీకు మీరే పోటీ అన్నారు.ప్రశ్నపత్రం క్షుణ్ణంగా చదివి,ఏయే ప్రశ్నలకు సమాధానాలు రాయాలో నిర్ణయించుకోవాలన్నారు.ప్రతి ప్రశ్నకు సమయం ముందుగా నిర్ణయించుకోవాలని బాగా తెలిసిన ప్రశ్నకు ముందుగా సమాధానం రాయాలని సూచించారు.అప్పుడు మిగిలిన ప్రశ్నలకు,సమాధానం ఉత్సాహంతో రాయగలరన్నారు.చివరగా ఒక్క సారి పేపర్ మొత్తం సరిచూసుకోవాలన్నారు.బయటకు వచ్చిన తర్వాత రాసిన పరీక్ష గురించి ఆలోచించవద్దు.ఇంటికి వెళ్లి తర్వాత పరీక్ష మీదే దృష్టిని కేంద్రీకరించాలని డా.అట్ల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.అసోసియేట్ ఆఫ్ రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్స్ అండ్ ప్రొఫెషనల్స్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణాలోని పదవ తరగతి విద్యార్థులకు ఉచిత ఫోన్ ఇన్ కార్యక్రమం పరీక్షలు ముగిసేంతవరకు సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు డా.అట్ల శ్రీనివాస్‌రెడ్డి రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్ జాతీయ అధ్యక్షుడు ఎఆర్‌పిపి ఇండియా ఒక ప్రకటనలో తెలిపారు.పరీక్షల కాలంలో ఒత్తిడి,ఆందోళనలు ఎక్కువగా ఉన్నట్లయితే వీటి నియంత్రణ ఉచిత సహాయానికై డా.అట్ల శ్రీనివాస్‌రెడ్డి మొబైల్ నెంబర్ 9703935321 యందు అందుబాటులో ఉంటారని ఒక ప్రకటనలో తెలిపారు.



## పట్టణ మండలాలకు ఎన్‌డిఎఫ్ నిధులు మంజూరు



**మెటుపల్లి, మార్చి 17, ప్రభాతవార్త:-**
మెటుపల్లి పట్టణ మండల గ్రామాలలో నీటి ఎద్దడి నివారణకు మెటుపల్లి పట్టణానికి ఎస్‌డిఎఫ్ నిధుల నుండి 50 లక్షల 8000 అదే విధంగా మండలంలో 20,80,0000 మంజూరు అయినవి, ఇట్టి నిధులతో పట్టణలో ఎక్కడైతే నీటతి సమస్య ఉందో, అదేవిధంగా గ్రామాలలో నీటి సమస్య నివారణకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మరియు కృష్ణారావు గార్ల కృషితో ఇట్టి డబ్బులు మంజూరు అయ్యయని, మెటుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా మండలంలో ఎన్ఆర్‌జిఎస్ నిధులు నుండి మండలానికి కోటి 18 లక్షల రూపాయలు మంజూరైనవని పని నడుస్తుందని తెలిపారు. మెటుపల్లి మండలంలో గ్రామాల వారిగా వైఎస్ఆర్ తండాకు రెండు లక్షల 50 వేలు, మెట్ల చిట్టాపూర్‌కు రెండు లక్షలు, రంగారావుపేటకు రెండు లక్షల 50 వేలు, పార్టీ మీది తండాకు 1,90,000, సత్తక్కపల్లి 1,80,000, వెల్లుల్లి 1,00,000 ఆత్మ నగర్ 2,00,000, ఆత్మకూర్ 3 లక్షల 50 వేలు బండలింగాపూర్ లక్ష యాబై వేలు, చర్ల కొండాపూర్ 1,80,000 కెసిఆర్ తండా 1,60,000, వేంపేట 1,00,000 మంజూరయ్యాయి అని తెలిపారు. ఇట్టి నిధులకు కృషి చేసిన జువ్వాడి నర్సింగరావు మరియు కృష్ణ రావు గార్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మండల పార్టీ అద్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కో ఆప్షన్ నెంబర్లు మార్గం గంగాధర్, పన్నాల మాధవరెడ్డి, మైనార్టీ ఎస్సీ సెల్ అద్యక్షులు ఎమ్‌ఏ ముఖిమ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగు మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రుద్రంగి, మార్చి 17, ప్రభాతవార్త:**
రుద్రంగి మండల కేంద్రంలో వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ఇంద్ర చౌక్ వద్ద ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏనుగు మనోహర్ రెడ్డి, యువ సైన్యం ఈ కార్యక్రమంలో, కొడిగంటి శ్యామ్, మర్రిపెల్లి విశాల్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# అస్తవ్యస్తంగా మొండికుంట డ్రైనేజీ నిర్మాణ పనులు

**-దోమల నిలయాలుగా విరాజిల్లుతున్న వైనం**
**-గ్రామస్తులు ప్రశ్నిస్తే కాంట్రాక్టర్ నిర్లక్ష్య సమాధానం**





**అశ్వాపురం, మార్చి17, ప్రభాతవార్త**
మండలపరిధిలోని మొండికుంటకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డ్రైనేజీ నిర్మాణ పనులకు 98లక్షల రూపాయలు మంజూరుకాగా సారపాకకు చెందిన కాంట్రాక్టర్ గతసంవత్సరం జూన్ చివరివారంలో పనులు ప్రారంభించారు. డ్రైనేజీ నిర్మాణపనులను కాంట్రాక్టర్ అర్ధాంతరంగా నిలిపివేయడంతో మురికినీరు నిల్వవుండి భరించరాని దుర్వాసన వెదజల్లుతూ దోమల నిలయాలుగా మారడంతో రాత్రివేళలో డ్రైనేజీ సమీప దుకాణాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళలో దుకాణాల వద్దకు వెళ్ళే కొనుగోలుదారులు డ్రైనేజీలో పడతామేమోనని భయపడుతున్నారు. డ్రైనేజీ నిర్మాణపనులు అసంపూర్తిగా వుండటంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి పడమర భాగానవున్న 500మీటర్ల డ్రైనేజీని సెంటర్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నుండి వాలునుబట్టి సగభాగం డ్రైనేజీని దక్షిణ దిశగా వుండే మల్లయ్య మోరీ వాగులో కలుపగా, సగభాగాన్ని ఉత్తరదిక్కుగా వుండే కరణం వాగులో కలిపారు. గ్రామానికి తూర్పుభాగాన వున్న 500మీటర్ల డ్రైనేజీ మొండికుంట సెంటర్‌లోని రామచంద్రాపురం రోడ్డు నుండి సగభాగం డ్రైనేజీని మల్లయ్య మోరీ వాగులో కలుపగా సగభాగం కాసరబాద కాంప్లెక్స్ నుండి నెల్లిపాకబంజర రోడ్డు దాటి కరణం వాగులో కలపాల్సి వుండగా డ్రైనేజీపై కరెంటు స్తంభాలు వుండటంతో ఇక్కడే అసలు ట్విస్ట్ మొదలయింది. డ్రైనేజీపై వున్న కరెంటు స్తంభాలను తొలగించి మరలా పునరుద్ధరించేందుకు విద్యుత్‌శాఖ అధికారులు 3.65లక్షల రూపాయలు ఖర్చవుతాయని అంచనావేసి కాంట్రాక్టర్‌కు రోడ్లు భవనాల శాఖకు ఎస్టిమేషన్ కాపీ అందజేయగా కాంట్రాక్టర్ విద్యుత్‌శాఖకు డబ్బులు చెల్లించకుండా కరెంటు స్తంభాలను తొలగించి పునరిద్దరించడం అగ్రిమెంట్‌లో లేదని స్తంభం నుండి స్తంభం మధ్య డ్రైనేజీ గోడలు కట్టి స్తంభాలు వున్నచోట వదిలివేసి కూసుకుంట్ల కాంప్లెక్స్ వరకు పనులుచేసి ఆపడంతో ఎక్కడినీరు అక్కడే నిల్వవుండి దుర్గంధం వెదజల్లుతోంది. గ్రామ పడమర భాగానవున్న డ్రేనేజీ నిర్మాణంపై పూర్తిస్థాయిలో స్లాబ్ వేయకుండా మధ్యమధ్యలో ఎక్కువ ఖాళీలు వుండటంతో చెత్తచెదారం రాళ్ళు పడి నీరు పారక దుకాణదారులకు అసౌకర్యంగా వుంది. డ్రైనేజీ పనులపై అలసత్వం వహిస్తున్న కాంట్రాక్టర్‌ను గ్రామస్తులు అడిగితే మీ ఇష్టం వచ్చినవాళ్ళకు చెప్పుకోండని దురుసుగా సమాధానమిస్తున్నట్లు, అదే కాంట్రాక్టర్ మల్లెలమడుగు నుండి ఆనందాపురం బిటిరోడ్డు నిర్మాణపనులు చేపడుతుండగా, శంకుస్థాపన చేయడానికి వచ్చిన ప్రస్తుత ఎమ్మెల్యే పాయం దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్ళారు. మొండికుంట సెంటర్‌లో వేసవిలోను వర్షాకాలం కన్నా అధికంగా దోమలు వుంటున్నందున కాంట్రాక్టర్ స్పందించి వెంటనే డ్రైనేజీ నిర్మాణపనులు పూర్తిచేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## భావనర్ఝురి పుస్తకావిష్కరణ

**ఖమ్మం కల్చరల్, మార్చి17, ప్రభాతవార్త:**
ఉపాధ్యాయులు, కవి, రచయిత పొత్తూరి సీతారామరావు రచించిన భావనార్ఝురి పుస్తకావిష్కరణ ఖమ్మం గాంధీచౌక్‌లోని సూర్యాప్లాజాలో ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ పుస్తకాన్ని ప్రముఖ కవి దర్భశయనం శ్రీనివాసచార్య ఆవిష్కరించారు. తొలి ప్రతిని సీతారామారావు మాతృమూర్తికి అందించారు. డాక్టర్ కొల్లు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో తులసి రామానుజచార్యులు పుస్తకాన్ని పరిచయం చేశారు. తండ్రి పొత్తూరి సుబ్బారావు వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న సీతారామారావు తన పుస్తకంలో కష్ట జీవుల గురించి కవిత్వీకరించారని అన్నారు. మొత్తం 33కవితలు సమకాలీన సమస్యలపై రాసినట్లుగా ఉన్నాయన్నారు. అన్ని సమాజానికి ఉపయోగపడేవిగా ఉన్నాయన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు, కన్నెగంటి వెంకటయ్య, జీవన్, ఎస్వీఆర్ పురుషోత్తమరావు మాట్లాడారు. షఫీ సయ్యద్ వేదిక మీదకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత సీతారామారావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కొంద్రు బ్రహ్మం, సుజాత, సుచరిత, కృష్ణ నాగేశ్వరరావు, శ్యామ్, నామా పురుషోత్తం, లెనిన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



**ఇబ్రహీంపట్నం, మల్లాపూర్**

## ప్లాస్టిక్ కవర్లు నిషేధిస్తూ పరిశుభ్రతను పాటించాలి : కమిషనర్ మోహన్



**మెటుపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:**
మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ఆదేశాలతో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ ఆధ్వర్యంలో మటన్ షాపులు చికెన్ షాపులు, ఫిష్ షాపులపై దాడులు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకోవడమైనది కమిషనర్ మాట్లాడుతూ అపరిశుభ్ర ప్రదేశంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అనారోగ్య స్థితిలో ఉన్న మేకలను గొర్రెలను కోళ్ళను ఫిష్ కోసి అమ్మినచో మున్సిపల్ చట్ట ప్రకారం చర్య తీసుకున్న బడునని తెలిపినారు. ప్రజలకు నాణ్యమైన మటన్, చికెన్, ఫిష్ అందించాలని కోరినారు. మటన్, చికెన్, ఫిష్ యాజమానులు డిజిటల్ కాంటాను ఏర్పాటు చేసుకోవాలని తెలిపినారు. ప్లాస్టిక్ కవర్లు వాడినచో జరిమానా విధించబడునని తెలిపినారు జూట్ బ్యాగులు వాడాలని తెలిపినారు. ప్రజలు కూడా ఇంటి వద్ద నుండి టిఫిన్ బాక్స్ తెచ్చుకోవాలని కోరారు. మటన్, చికెన్, ఫిష్ వేస్టేజ్‌ను మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ముజీబ్ నరేష్, అశోక్ పాల్గొన్నారు.

## అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

**మెటుపల్లి, మార్చి 17, ప్రభాతవార్త:-**



మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ఆదేశాలతో పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చినందున రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగును ఏర్పాటు చేయడం జరుగుతుంది కమిషనర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చినందున ప్రభుత్వ కార్యలయాల్లో కానీ ప్రజల ఆస్తులకు సంబంధించిన గోడలపై వాల్ రైటింగ్ గాని వాల్ పోస్టర్ గాని ఫ్లెక్సీలు గాని తీసివేయాలని మరియు రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు పెట్టాలని ఆదేశించినారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున వాల్ పోస్టర్స్ గాని వాల్ రైటింగ్ గాని ఫ్లెక్సీలు గాని అనుమతి లేకుండా పెట్టరాదు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీ గుర్రం రత్నాకర్ ముజీబ్ నరేష్, అశోక్ పరిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి పది పరీక్షలు

**చర్ల ప్రభాతవార్త:** నేటి నుండి పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయి. చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల సత్యనారాయణపురం జిల్లా పరిషత్ పాఠశాల రెండు సెంటర్‌లో ఏర్పాటు చేసినట్లు మండల విద్యశాఖ అధికారి జుంఝీలాల్ తెలిపారు. చర్ల ప్రభుత్వ పాఠశాలలో 235 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా సత్యనారాయణపురం జిల్లా పరిషత్ పాఠశాలలో 96 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఉదయం 9:30 నుండి 12:30 వరకు పరీక్షలు జరగనున్నాయని విద్యార్థులు సమయానికి హాజరుకావాలని సూచించారు. పరీక్ష సమయానికి ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన వారిని అనుమతించబడునని, ఐదు నిమిషాల తర్వాత వచ్చిన వారిని లోనికి అనుమతించడం జరగదని అన్నారు.

# మేరుగైన వైద్య సేవలు అందించాలి

– వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ప్రతి గ్రామంలో అర్ఎంపిలు,పిఎంపిలు అత్యవసర సమయంలో మేరుగైన వైద్య సేవలు అందించాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు. అదివారం జిల్లా అర్ఎంపిల,పిఎంపి కమ్యూనిటి పారామెడికల్ వెల్ఫేర్ అసోసియెషన్ అధ్యక్ష కార్యవర్గ ప్రమాణ స్వీకర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ హజరయ్యరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు,బలహిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం మిగులు బడ్జెట్ రాష్ట్రన్ని అప్పుట రాష్ట్రంగా మార్చడం జరిగిందని అన్నారు.సిఎం రేవంత్ రెడ్డి ఉద్యగులకు,పెన్షనర్లుకు నెల జీతాలను అందజేయడం జరుగుతుందని,సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు.ఉచిత బస్సు,200 వరకు ఉచిత కరెంటు బిల్లు ఉచితం, 500 సిలిండెర్లు,అర్యోగ శ్రీ, వంటి సంక్షేమ పథకాలను ఇచ్చిన మాట ప్రకారం అమలు చేశారని అన్నారు.సిరిసిల్ల నేత కార్మికుల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. సిరిసిల్ల అభివృద్ధి అగిపోదు అని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అర్ఎంపిలు,పిఎంపిల



వైద్య సేవలు కూడా మార్పు తీసుకువస్తూ ప్రజలకు మరింత అందుయని అన్నారు. గతంలో వైస్ రాజశేకఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఆర్ఎంపిలకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి సర్టిపికెట్ పదానోత్సవం జరిగిందని గుర్త చేశారు. ఉచిత శిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని అన్నారు. అర్ఎంపిలు,పిఎంపిల అండగా ఉంటాన్నని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, వార్డు కౌన్సిలరున గుండ్లపెల్లి రామనుజం, గౌతమ్, అధ్యక్షుడు క్యడికల రవి కార్యవర్గ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా భూ కబ్జాలు సయస్యలపై ప్రజలు ధైర్యంగా పిర్యాదు చేయవచ్చు



–డిఎస్పి చంద్రశేఖర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

అక్రమంగా భూకబ్జాలకు పాల్పిడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ అన్నారు.అక్రమంగా భూ కబ్జాలు చేస్తూ రిజిస్ట్రేషన్ కోసం డబ్బులు వసూళ్ళకు పాల్పడుతున్న తంగళపల్లి మాజి సర్పంచ్ తిరుపతిని అరెస్ట్ చేసినట్లు అదివారం డిఎస్పి చంద్రశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తంగళపల్లి మండల కేంద్రానికి చెందిన తిరుపతి పద్మనగర్ చెందిన కనక నారాయణ,రాజ్యలక్ష్మి,గాజుల లత యొక్క సర్వే నంబర్ 247లోని భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని వారి భూమిని వారికి రిజిస్ట్రేషన్ చేయడానికి బాధితులను బెదిరింపులకు పాల్పడుతూ వారి వద్ద నుండి భారీగా డబ్బులు డిమాండ్ చేయగా బాధితుల ఫిర్యాదు మేరకు తంగళపెల్లి పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా గతంలో క్రిమనల్ కేసులు నమోదు జరిగినందున అరెస్ట్ చేసి రిమాండ్ చేసి తరలించినట్లు డిఎస్పి తెలిపారు. భూ కబ్జాలకు సంబందించిన సమస్యలపై జిల్లాలో భూ కబ్జాలకు పాల్పడుతు ప్రజలని బయబ్రాంతులకు గురి చేస్తూ డబ్బులు డిమాండ్ చేసే వారి నేర ప్రవృత్తి ప్రజలు ధైర్యంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో, డిఎస్పి కార్యలయంలో ,సంబందిత పోలీస్ స్టేషన్‌లలో పిర్యాదు చేయవచ్చని తెలిపారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్,బిజేపి నాయకులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పట్టణంలోని చంద్రంపేట వార్డులో టిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు రోడ్ల శ్రీనివాస్,బిజేపి నాయకులు సుంకోజు రాజు,గోపాల్ అదివారం బాక్స్ అధ్యక్షుడు సూర దేవరాజ్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి పార్టీ కండువ కప్పి అహ్వానించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పాలనలో ఉచిత బస్సు, 200 యూనిట్లు వరకు ఉచిత కరెంటు, 500లకు సిలిండెర్, రాజీవ్ అరోగ్య శ్రీ 10లక్షల పెంపు అమలు చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని తెలిపారు. అబివృద్ధి కార్యక్రమాలు చూసి పార్టీలోకి నాయకులు చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు నూనె శ్రీనివాస్,కత్తెరపాక ఎల్లయ్య, తడక వేంకటేశం,మ్యాన సత్యానారయణ తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ ప్రతిభ రత్న పురష్కారం అందుకున్న ఎండోమెంటు అధికారిణి కవిత

*గార్ల, మార్చి17 ప్రభాతవార్త:*

వంశీ ఈవెంట్స్, మోర్డ్ ఫౌండేషన్ వారి ఆద్వర్యంలో జిల్లా దేవాదాయ ధర్మదాయశాఖ అధికారిణి గార్ల వేటవేంకటేశ్వరస్వామి ఆలయ ఈఓ నందనం కవిత భారతీయ ప్రతిభ రత్న 2024 పురష్కారం అందుకున్నారు. ఆదివారం వంశీ ఈవెంట్స్, మోర్డ్ ఫౌండేషన్ ఆద్వర్యంలో ప్రతియేటా నిర్వహించే అవార్డుల మహోత్సవంలో భాగంగా హైదరాబాద్‌లోనిర్వహించిన అవార్డుల మహోత్సవంలో భాగంగా సంస్థ డాక్టర్ శ్రీనివాస్, వంశీ, మాఅసోసియేషన్ సభ్యులు కాదంబారి కిరణ్‌కుమార్,లు శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించి వారి చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఎండోమెంట్ అధికారిణి నందనం కవిత మాట్లాడుతు సమాజంలో చేస్తున్న సామాజిక సేవాదృక్పదాన్ని దృష్టిలో పెట్టుకొని సమాజిక సేవను మరింతగా పెంచాలనే ఉద్దేశ్యంతో ప్రోత్సహించేవిధంగా అవార్డులు అందించడం జరిగిందన్నారు. గత యేడాది డిసెంబర్‌లో జాతీ బంగారు నంది అవార్డుకు ఎంపికై అందుకోవడం జరిగిందన్నారు. సామాజిక సేవ చేయడానికి బాధ్యతను, అర్హతను పెంచడానికి గార్లమండలంలో శ్రీవేటవేంకటేశ్వర స్వామి కృపతోనే జరుగుత్తున్నారు. భారతీయ ప్రతిభ రత్న పురష్కారం 2024 ఇలా పలకడానికి చాల గర్వంగా ఉందన్నారు. ఈఅవార్డులతో నాలోమరింత బాధ్యతను పెంచుతుందని భవిష్యత్‌లో మరింత సేవాభాగ్యం చేసుకునేలా శ్రీవేటవేంకటేశ్వర స్వామి ఆయురారోగ్యంలు అందించాలని కోరారు. అవార్డుకు అర్హత కల్పించిన ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈఅవార్డు అందుకోవడం పట్ల శ్రీవేటవేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ఉపాధ్యక్షులు బూడిద రాణి, ప్రధానకార్యదర్శి మాళోత్‌రమేష్, కార్యవర్గసభ్యులు మేకల వెంకటేశ్వర్లు, మల్లంపరీక్షన్ నరేందర్, జట్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, ఎంపిపి బట్టు నాగరాజు, మాజీఎంపిపి, ఎంపటిసి



మూడ్ శివాజీచౌహన్, అజ్మీర బన్సిలాల్, భూక్య బుజి, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ప్రముఖులు భూక్య రాములు నాయక్, పుల్లఖండం రమేష్‌బాబు, పానుగంటి రాధాకృష్ణ, టిటిడి ప్రచారమండలి సభ్యులు మాళోత్ రాములునాయక్, ఆలయ అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి, రమేష్‌స్వామి, తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## వాహన దారులు ట్రాఫిక్ నియామలు పాటించాలి

ప్రభాతవార్త కన్నాయిగూడెం: మండలంలోని బుట్టాయిగూడెం ప్రధాన రహదారి వద్ద స్థానిక యస్ ఐ సురేష్ అద్వర్యంలో పోలీస్ లు వాహన తనిఖిలు చేపట్టారు.వాహన దారుల ఆధార్‌కార్డు,వాహన రిజిస్ట్రేషన్,లైసన్స్‌కార్డులను పరిశిలించారు.అనంతరం వాహన దారులతో మాట్లాడుతూ అటో,టాటామ్యాజిక్ ,బోలెరా,ట్రాక్టర్ లాంటి వాహనల్లో ఎక్కువ మందిని ఎక్కించుకుంటే చట్టరీత్య చర్యలు తిసుకుంటామని అన్నారు.ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్య స్థానాలకు చేర్చాలని అన్నారు.కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీస్ లకు సమాచారం ఇవ్వలని అన్నారు.ఈ తనిఖిల్లో సివిల్,సిఆర్‌పిఎఫ్ కమోండోస్ పాల్గొన్నారు.





సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట

## ఇద్దరి అంధులకు చూపును ప్రసాదించిన నేత్రదాత వెంకటసాయి



ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల గ్రామానికి చెందిన యువ ఇంజనీర్ వెంకటసాయి (28) మృతి చెందారు. ఆయన నేత్రాలను దానం చేస్తే ఇద్దరి అంధులకు చూపును ప్రసాదించవచ్చునని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. అందుకు కుటుంబ సభ్యులు అంగీకరించగా ఎల్‌విపి కరీంనగర్ ఐ బ్యాంక్ టెక్నిషియన్ గాజుల సతీష్ ద్వారా నేత్రాలను సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ కు పంపించారు. కుటుంబం దు:ఖంలో ఉండి కూడా మరో ఇద్దరి అంధులకు వెలుగులు ప్రసాదించుట కు ముందుకు వచ్చిన తల్లిదండ్రులు సరిత, రమేష్, పెద్దనాన్న కుమారస్వామి, తమ్ముడు అజయ్, అక్కబావ మౌనిక, సతీష్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, రమేష్, రాజమౌళి, పృథ్వీరాజ్, వాసు, సారంగం, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, సంతోష్, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు తానిపర్తి విజయ లక్ష్మి, బంక కళావతి, కోశాధికారి మనీషా అగర్వాల్, ప్రతినిధి బేణిగోపాల్, త్రివేది లు అభినందనలు తెలిపారు.

## చెక్ పోస్టును సందర్శించిన సిఐ సుబ్బారెడ్డి



ఓదెల, ప్రభాత వార్త:

రాబోయే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ అశోక్ రెడ్డి గుంపుల వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి జిల్లా సరిహద్దు చెక్‌పోస్టును సందర్శించి ఎన్నికలలో చేలామని అవుతున్న డబ్బులు, మద్యం, ఇతర ప్రలోభాల కట్టడిని అరికట్టడడంలో భాగంగా చెక్ పోస్టును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## నేటి నుండి పదవ తరగతి పరీక్షలు

పాలకుర్తి, ప్రభాత వార్త:

పదో తరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రారంభం కానున్నాయి. మండలంలోని బసంత్ నగర్ ఇండియా మిషన్ పాఠశాల, జయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెంటర్లను ఏర్పాటు చేశారు. గతంలో స్థానిక తెలుగు మీడియం పాఠశాలలో సెంటర్ ఉండేది కానీ మన ఊరు మన బడి పనులు జరుగుతున్నందున సెంటర్ ను రద్దు చేశారు. మొత్తం 325 మంది విద్యార్థులు మండలం నుండి పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారు. ఇండియా మిషన్ పాఠశాలలో 225 మంది జయ్యారం పాఠశాలలో వంద మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9.30 లకు పరీక్షలు ప్రారంభం కానున్నాయి. గతంలో నిమిషం ఆలస్యంగా వచ్చిన వారిని అనుమతించేవారు కాదు. కానీ ప్రభుత్వం ఈసారి ఈ పద్ధతికి స్వస్తి చెప్పి ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన అనుమతి ఇవ్వనున్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు అధికారులు అన్ని ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, దగ్గర్లో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయనుంచనున్నారు.

# వడండ్లు.. కడగండ్లు

- అహ్మద్‌హుస్సేన్ పల్లెలో అకాల వర్షం
- నేల రాలిన వరి పంట - కన్నీరుపెట్టుకున్న రైతన్న
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు





**కోనరావుపేట,ప్రభాతవార్త:** వడగండ్ల వాన రైతన్నకు కడగండ్లు మిగిల్చింది. ఆరుగాలం శ్రమించి వరి పంట సాగు చేసిన రైతు, చేతికందే సమయంలో వడగండ్ల వానతో భారీగా నష్టం చేసింది. పొట్ట దశలో ఉన్న వరి పంట పై వడగండ్ల వాన కురియడంతో వంటంతా నేలరాలడంతో రైతు కంట కన్నీరు పెట్టుకున్నాడు. కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామ శివారులో ఉన్న అహ్మద్ హుస్సేన్ పల్లెలో శనివారం అర్ధరాత్రి కురిసిన వడగండ్ల వానతో వరి పంట ధ్వంసమైంది. గ్రామానికి చెందిన అక్కనపల్లి దేవయ్య, అక్కనపల్లి భాస్కర్, అక్కనపల్లి నారాయణ, నేదూరి శంకరవ్వ, దప్పుల లక్ష్మి,కుమ్మరి దేవవ్వ, ఇల్లందుల పోశవ్వ, రాజమల్లేశం,భూక్య నవీన్, సామనపల్లి దేవేంద్ర,కొమ్ము ముత్తయ్యలకు చెందిన వరి పంట పై రాళ్ల వాన కురియడంతో వడ్లన్నీ నేలరాలాయి. పొట్ట దశలో ఉన్న వరి పంట ఇలా నష్టపోవడంతో అప్పులు మీద వడే పరిస్థితి నెలకొందనీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎండల తీవ్రతో పంటలన్నీ ఎండిపోయే పరిస్థితి ఉండగా, అకాల వానలతో ఇలా నష్టపోయామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వడగండ్ల వానతో నష్టపోయిన తమను ప్రభుత్వం అదుకోని,పరిహారం చెల్లించాలని బాధిత రైతులు,స్థానికులు కోరుతున్నారు.

# నేడు మంథని మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక

- క్యాంపు నుండి నేరుగా కార్యాలయానికి రానున్న కౌన్సిలర్లు

**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికను నేడు మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఆర్డీవో హనుమ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 16న అవిశ్వాసం తీర్మానం ద్వారా మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌లను కౌన్సిలర్లు తొలగించిన విషయం తెలిసిందే. తరువాత ఈనెల 18న చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ ఎన్నికను నిర్వహించాలని ఆర్డీవో హనుమ నాయక్‌కు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ మల్లి కార్జున స్వామి ఎన్నికకు కావల్సిన ఏర్పాట్లను పూర్తి చేశారు.

**లాంచనంగా జరుగనున్న చైరపర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక...** మంథని మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక నేడు లాంచనంగా జరుగనున్నది. 9మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాణంపెట్టి పాతవారిని తొలగించారు. కాగా నేడుజరిగే ఎన్నిక లాంచనంగా జరుగనున్నది. చైర్‌పర్సన్‌గా 13వ వార్డు కౌన్సిలర్లు పెండ్రు రమ సురేష్‌రెడ్డిని ఏకగ్రీవంగా కౌన్సిలర్లు ఎన్నుకోనున్నారు. అదేవిధంగా వైస్ చైర్మన్‌గా 6వ వార్డు కౌన్సిలర నక్క నాగేంద్ర శంకర్‌ను ఎన్నుకోనున్నట్లు సమాచారం. ఈఎన్నిక నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. ఏది ఏమైన మంథని మున్సిపాలిటికి రెండవ చైర్మన్, వైస్‌చైర్మన్ నేడు ప్రమాణస్వీకారం చేయనున్నారు.




# మానకొండూర్‌లో చెత్త శుద్ధి ఎక్కడ

- వెదజల్లుతున్న దుర్వాసన పట్టించుకోని ప్రత్యేక అధికారులు

**మానకొండూర్, ప్రభాతవార్త :** ప్రత్యేక అధికారుల పాలనలో వీధుల్లో పారిశుద్ధ లోపంతో దుర్వాసన వెదజల్లుతున్న ప్రత్యేక అధికారులు పట్టించుకోవడంలేదని, పలువురు విమర్శిస్తున్నారు. మానకొండూర్ మండల కేంద్రంలోని మార్కెట్ సమీపంలో, ముంజంపల్లి రోడ్డుపై , పలు వీధుల్లో చెత్తచెదారం రోడ్లపై పడి దుర్వాసన వెదజల్లుతున్న గ్రామ ప్రత్యేక అధికారి పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. తూర్పుదర్వాజ వద్ద మురికి నీటిని తొలగించడం లేదని ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోని చెత్త శుద్ధిపై అధికారుల పనితీరు ఇలా ఉందంటే, పల్లెల్లోనే గ్రామాల ప్రత్యేక అధికారులు గ్రామాల విధుల గుండా తిరిగి ప్రజలకు అవగాహన కల్పించిన దాఖలాలు లేవన్నారు. మండల కేంద్రంలో పేరుకుపోయిన చెత్త కాల్వల్లోని నిలిచిన మురికి నీటిని తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసం ఇందిరాభవన్‌లో జగిత్యాల పట్టణానికి చెందిన 14వ వార్డు బిఆర్ఎస్ నాయకులు అయ్యోరి రాజాం జబీర్ ఖాన్ మారంపెల్లి రమేష్ సుద్దాల గంగాధర్ బేర లలిత,వార్డు సభ్యులు మహిళలు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసం ఇందిరాభవన్‌లో జగిత్యాల రూరల్ మోరపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొల్లె సత్తమ్మ గంగారాం, మాజీ ఎంపిటిసి కట్ట రాజేందర్,మాజీ ఉప సర్పంచ్ రాజేశ్వరరావు,ఎంపిటిసి కర్నె భూమారెడ్డి ఆధ్వర్యంలో 60 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## కేంద్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికులను ఆదుకోవాలి



- సామాజిక భద్రత,సంక్షేమ సౌకర్యాలు కల్పించాలి
- గల్ఫ్ సంఘ నాయకుల డిమాండ్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికులకు సామాజిక భద్రత సంక్షేమ సౌకర్యాలు కల్పించాలని గల్ఫ్ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. 2024 మార్చి 18న జగిత్యాలకు విచ్చేస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి 88 లక్షల మంది భారతీయ గల్ఫ్ వలస కార్మికుల పక్షాన జగిత్యాలలో గల్ఫ్ సంఘ కార్మిక నాయకులు గుగ్గిల్ల రవిగౌడ్ చైర్మన్,గల్ఫ్ జెఏసి సింగిరెడ్డి నరేష్‌రెడ్డి టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ మంద భీంరెడ్డి,టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ సయిండ్ల రాజిరెడ్డి ,ఎం నాగభూషణం,ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ నాయకులు ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాలకు విచ్చేస్తున్న సందర్భంగా గల్ఫ్ కార్మికుల పక్షాన సాదర స్వాగతం తెలుపుతూ గల్ఫ్ దేశాలలో 88 లక్షల మంది వలస కార్మికులు నివసిస్తున్నారని భారత ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.విదేశీ మారక ద్రవ్యాన్ని పొందే దేశాలలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్నది.2023లో 125 బిలియన్ యుఎస్ డాలర్ల (10 లక్షల 25 వేల కోట్ల రూపాయల) విలువైన విదేశీ మారకాన్ని భారతదేశం పొందింది.ఇది భారతదేశ స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)లో 3.4 శాతం,భారత్ పొందే విదేశీ మారకంలో సగానికి పైగా గల్ఫ్ దేశాల నుంచే లభిస్తున్నది.గమ్యస్థాన గల్ఫ్ దేశాల అభివృద్ధిలో పాలు పంచుకుంటూ భారతదేశానికి అత్యధిక విదేశీ మారకద్రవ్యం పంపిస్తున్న ప్రవాస భారతీయ కార్మికుల సేవలను గుర్తించాలని మిమ్ములను కోరుతున్నాము.గత పదేళ్లలో మీరు ప్రధాన మంత్రి హోదాలో సౌదీ అరేబియా,యూఏఈ,ఓమాన్,కువైట్ ,ఖతార్,బహరేన్ ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో పర్యటించారు.భారత్-గల్ఫ్ దేశాల మధ్య మీరు చేసుకున్న ద్వైపాక్షిక ఒప్పందాలలో వ్యాపార వాణిజ్య ఒప్పందాలే ఎక్కువ.గల్ఫ్ వలస కార్మికుల సామాజిక భద్రత,సంక్షేమం గురించి పెద్దగా పట్టించుకోలేదు.భారత ప్రభుత్వం ఈ క్రింది విషయాలపై దృష్టి పెట్టాలని కోరుతున్నాం.ప్రవాసీ భారతీయ భీమా యోజన అనే రూ.10 లక్షల ప్రమాద భీమా పథకంలో సహజ మరణాన్ని చేర్చాలి.భీమా సౌకర్యం అందరికీ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలి.విదేశీ మారకద్రవ్యం పంపేవారికి బంగ్లాదేశ్ ప్రభుత్వం రెండున్నర శాతం ప్రోత్సాహకం ఇస్తున్నది.భారత ప్రభుత్వం కూడా ఈ దిశగా ఆలోచించాలి.హైదరాబాద్‌లో సౌదీ అరేబియా,కువైట్ దేశాల కాన్సులేట్‌లు (రాయబార కార్యాలయాలు) ఏర్పాటుకు భారత ప్రభుత్వం చొరవ చూపాలి.ఇటీవలనే యూఏఈ కాన్సులేట్‌ను ఏర్పాటు చేశారు.గల్ఫ్‌లోని భారతీయ వలస కార్మికులకు భీమా,పెన్షన్‌తో కూడిన సమగ్ర సామాజిక భద్రతా పథకాన్ని అమలుచేయాలి.ఎమిగ్రేషన్ యాక్టు 1983ని ఆధునీకరించాలి,చాలా ఏళ్లుగా న్యూ ఎమిగ్రేషన్ బిల్ పెండింగ్‌లో ఉన్నది.ద్వైపాక్షిక కార్మిక ఒప్పందాలు క్రమం తప్పకుండా సమీక్షించడానికి గల్ఫ్ దేశాలతో సంయుక్త కమిటీలను ఏర్పాటు చేయాలి.విదేశాలకు ఉద్యోగం కోస వెళ్లే వారందరికీ ముందస్తు ప్రయాణ అవగాహన శిక్షణ (ప్రీ డిపార్చర్ ఓరియంటేషన్ ,ట్రైనింగ్ పిడిఓటిని నిర్భందంగా అమలు చేయాలి.భారతదేశం నుంచి విదేశాలకు వెళ్లే ప్రతి పౌరుడి వివరాలను భారతీయ విమానాశ్రయాల్లో రిజిస్ట్రేషన్ చేయాలి.అలాగే విదేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాల్లో కూడా రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయాలి.భారత దేశంలో చదువుకుంటున్న గల్ఫ్ కార్మికుల పిల్లలకు ఆయా విద్యా సంస్థలలో రిజర్వేషన్ కోటా అమలు చేయాలి.ప్రస్తుత ప్రభుత్వాలు అమలు చేస్తున్న సామాజిక సంక్షేమ పథకాలలో గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న కార్మికులు,గల్ఫ్ దేశాల నుంచి వాపస్ వచ్చి గ్రామాల్లో ఉన్న వారిని లబ్దిదారులుగా పరిగణించాలి.రేషన్‌కార్డు లేదనే సాకుతో సంక్షేమ పథకాలకు వారిని దూరం చేయొద్దని వారు పేర్కొన్నారు.

## నరేంద్రమోడీని అడ్డుకుంటాం



**భీమారం,ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాట్లాడుతున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీని అడ్డుకుంటాం.కావాలనే భారతదేశ ప్రజలలో నరేంద్రమోడీ కులాల మధ్య,మతాల మధ్యన చిచ్చుపెట్టి ఓట్లు దొబ్బాలని చూస్తున్న నరేంద్రమోడీ జగిత్యాల జిల్లాకు రావడాన్ని మాల మహానాడు అడ్డుకొని తీరుతుందని భారత రాజ్యాంగాన్ని మార్చి మనువాద రాజ్యాంగాన్ని తీసుకొస్తామని నరేంద్ర మోడీకి మూడోసారి ప్రధానమంత్రిగా అర్హత లేదు నిన్ను గెలవనీయమని రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షుడు ఉరుమడ్ల లక్ష్మణ్ అన్నారు.

# పారమిత ఉన్నత పాఠశాలలో వికసిత ముగింపు వార్షికోత్సవ వేడుకలు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ మంకమ్మ తోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో వికసిత అనే పేరుతో నిర్వహించిన రెండు రోజుల వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం ముగింపు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన శ్రీ శారదాంబ నృత్య ప్రదర్శన, పల్లెటూరులోని కమ్మదనాన్ని వివరించే నృత్య ప్రదర్శన, నాన్న యొక్క గొప్పతనాన్ని వివరించే నృత్య ప్రదర్శన, రామాయణ నాటక ప్రదర్శన, యోగా ప్రదర్శనల వంటి సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యంతం ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రస్తుత ప్రపంచానికి పోటీ పడుతూ, అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకుంటూ వారిలో ఉన్న సృజనాత్మకత నైపుణ్యంతో చేసిన ప్రదర్శనలు, ధారాళంగా మాట్లాడిన వైనం, చిన్నారుల ఆత్మస్థైర్యం అందరిని మంత్ర ముగ్దులను చేశాయి. ఈ సందర్భంగా డాక్టర్ ఈ.ప్రసాద్‌రావు మాట్లాడుతూ.. వార్షికోత్సవ వేడుకలు విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను, సృజనాత్మకతను, సాంస్కృతిక నైపుణ్యాలను పెంపొందించేలా చేస్తుంది అంటూ చిన్నారులను ఆశీర్వదించారు. రెండు రోజుల వార్షికోత్సవ



కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రావీ, వియుఎం ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, రితేష్ మెహత, శ్రీకర్, శర్మిష్ట, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

# కలెక్టరేట్‌లో ప్రజావాణి రద్దు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపి వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని యధాతథంగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ అట్టి ప్రకటనలో వెల్లడించారు.

# శ్రీరాముడిని అడ్డుపెట్టుకొని బండి సంజయ్ రాజకీయం చెయ్యొద్దు

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్**

**మానకొండూర్, ప్రభాతవార్త :** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ జాతీయ నాయకుడు బండి సంజయ్ శ్రీరాముడి పేరును అడ్డుపెట్టుకొని రాజకీయం చేయొద్దని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు సూచించారు. ఆదివారం మానకొండూర్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా బండి సంజయ్ ఐదేళ్ల పాలనలో కేంద్రం నిధులు ఎన్ని తీసుకువచ్చారో చెప్పాలన్నారు. బండి సంజయ్ చేపట్టిన యాత్ర ప్రజాహిత యాత్ర కాదని, ప్రజా వ్యతిరేక యాత్ర అని విమర్శించారు. బండి సంజయ్ 213గ్రామాలు, 713కిలోమీటర్లు యాత్ర చేపట్టామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధి ఏడు నియోజకవర్గాలలో చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. జిల్లా ప్రజలు బండి సంజయ్‌కి శ్రీరాముడి పేరుతో ఆయనను గౌరవిస్తున్నారే తప్ప, ఆయన వ్యక్తిగతంగా ప్రజలు ఎవరు గౌరవించారన్నారు. దేవుళ్ల పేరుతో బీజేపీ రాజకీయం చేస్తే, బిఆర్ఎస్ శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకొని కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో ఏనాడు దేవుళ్ల పేరును అడ్డుపెట్టుకోలేదన్నారు. బండి సంజయ్ చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని బిఆర్ఎస్ పార్టీ సవాల్ విసిరిన ఎందుకు రావడం లేదని ఆరోపించారు. బండి సంజయ్ బూటక మాటలను ప్రజలు ఇక నమ్మే ప్రసక్తి



లేదన్నారు. కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ బిఆర్ఎస్ పాలనలో కరీంనగర్‌లో తిరుమల తిరుపతి దేవస్థాన నిర్మాణానికి కృషిచేశారని, ఐటీ టవర్ కొండగట్టులో విగ్రహానికి 900ఎకరాల క్రమబద్ధీకరణ, తీగల వంతెన, రివర్‌ఫ్రంట్ మరెన్నో అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ మరింత అభివృద్ధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయిన్పల్లి వినోద్‌కుమార్‌ను ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మండల బిఆర్ఎస్ నాయకులు రామంచ గోపాల్‌రెడ్డి, దేవా సతీష్‌రెడ్డి, శాతరాజు యాదగిరి, పిట్టల మధు, శ్యాంసోన్, నెల్లి శంకర్, దండబోయిన శేఖర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులాల కార్పొరేషన్‌ల ఏర్పాటును స్వాగతిస్తున్నం

**- దొగ్గలి శ్రీధర్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బీసీ కులాల కార్పొరేషన్ ఏర్పాటును స్వాగతిస్తున్నామని, అన్ని కులాలకు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కార్పొరేషన్‌లకు పాలకమండలి నియమించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం జరిగిన రాష్ట్రం మంత్రి మండలి సమావేశంలో నూతనంగా 8 బీసీ కార్పొరేషన్‌ల తీసుకున్న నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే బీసీ కులాలలో కొనసాగుతున్న 11 కులాల బీసీ ఫెడరేషన్‌లను రద్దు చేసి వాటి స్థానంలో కార్పొరేషన్‌గా మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆనయకు విజప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సమగ్ర కుల గణన జీవో విడుదల చేయడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీల జనాభా లెక్కలు సేకరించేందుకు ఈ సర్వే ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# మాయమైపోతున్నదమ్మా.. మాతృభాష

**- మాతృభాషలో.. పరీక్షకు హాజరుకానున్న 30మంది విద్యార్థులు**


**- ఉర్దు మీడియంలో పరీక్షకు హాజరుకానున్న ఏకైక బాలిక.. ఒకేఒక్కరు**

**- ఆంగ్ల మీడియంలో పరీక్షకు హాజరుకానున్న 2864మంది విద్యార్థులు**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** సృష్టిలో జన్మనిచ్చిన తల్లి ద్వారా మొదటగా మాతృభాష నేర్చుకుంటాం.. అమ్మ అన్న.. అమ్మి అన్న.. మదర్ అన్న.. జన్మనిచ్చిన తల్లికే వర్తిసు ంది. అనేక భిన్నమైన మాతృభాషల్లో జన్మనిచ్చిన బాలబాలికలు దేశంలో వారి వారి ప్రాంతాలలో మాతృభాషలో రాణించి.. జాతీయ భాష హిందీ.. అంతర్జాతీయ భాష ఆంగ్లం (ఇంగ్లీష్)లో రాణిస్తున్నారు. మాతృభాషలో రాణించవిదారు ఇంటర్నేషనల్ లాంగ్వేజ్ ఇంగ్లీష్‌లో అతిలించనంతగా రాణించరని, మాతృభాష పరిపూర్ణంగా వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులు అంతర్జాతీయ భాషలో మహోన్నతంగా రాణిస్తారని భాష పండితులు తెగేసి చెబుతున్నారు. ఇక్కడ తెలంగాణ రాష్ట్రంలో తెలుగు భాష మాయమైపోతున్నదమ్మా.. మచ్చుకైన తెలుగు బడులు కనపడకుండా పోయే రోజులు దారిదాపుల్లో ఉన్నాయి. పేరుకు మాత్రమే తెలుగు రాష్ట్రం.. ఇప్పటి విద్యావిధానంలో ఆధునికంగా ఆంగ్ల భాషమీద ఉన్న మక్కువ అవగింజంతైన మాతృభాషమీద లేదని చెప్పడానికి నేటి నుండి తెలుగు రాష్ట్రంగా పిలువబడుతున్న తెలంగాణ రాష్ట్రంలో వేలల్లో తెలుగు పరీక్షలు రాసేవారు ఉండగా.. లక్షల్లో ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు.. ఉర్దూ మీడియంలో పదులలో లెక్కపెట్టే విద్యార్థులే.. నేటి నుండి జరుగుతున్న పదోవ తరగతి పరీక్షలు రాయబోతున్నారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజూరాబాద్, వీణవంక, కమలాపూర్, ఇల్లందకుంట మండలాలలో నేటి నుండి ఈ నెల 30వ తేది వరకు 10వ తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. జమ్మికుంట మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం హైస్కూల్ నుండి ఏకైక విద్యార్థినీ షేక్ సఫా పరీ పరీక్ష వ్రాయబోతున్నది. 5మండలాల పరిధిలో వేలాది మంది విద్యార్థినీ, విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో పరీక్షలు రాస్తుండగా కేవలం 30మంది విద్యార్థినీ, విద్యార్థులు మాతృభాష అయిన తెలుగులో పరీక్షలు రాస్తున్నారు. ముస్లిం కుటుంబంలో పుట్టి పెరిగిన షేక్ సఫా పరీ తల్లిదండ్రులకు మాతృభాషపై ఉన్న మక్కువ.. ప్రేమ, ఆ భాష కమ్మదనం, తెలుగు గడ్డపై పుట్టి పెరిగిన తల్లిదండ్రులు వారి బిడ్డలను కనీసం ప్రైమరీ స్కూల్ వరకైన మాతృభాషలో విద్యాబుద్దులు నేర్పించకపోవడం తెలంగాణ తెలుగు రాష్ట్ర దురదృష్టం అని చెప్పాలి. హుజురాబాద్ మండలం పరిధిలో 6గురు విద్యార్థినీ, విద్యార్థులు మాతృభాష తెలుగులో పరీక్ష రాస్తుండగా, 826మంది ఇంగ్లీష్ మీడియంలో పరీక్షలు రాస్తున్నారు. జమ్మికుంట మండలంలో మాతృభాష ఉర్దూ మీడియంలో ఒకే ఒక్క విద్యార్థినీ పరీక్ష రాస్తుండగా, కేవలం 6గురు విద్యార్థినీ,



విద్యార్థులు మాతృభాష తెలుగు మీడియంలో పరీక్షలు రాస్తున్నారు. 855మంది ఆంగ్ల మీడియంలో పరీక్షలు రాస్తున్నారు. వీణవంక మండలంలో 13మంది విద్యార్థినీ, విద్యార్థులు తెలుగు మాతృభాషలో పరీక్షలు రాస్తుండగా, 302మంది ఇంగ్లీష్ మీడియంలో పరీక్షలు రాస్తున్నారు. కమలాపూర్ మండలంలో కేవలం 5గురు విద్యార్థులు మాతృభాషలో పరీక్షలు రాస్తుండగా, 635మంది ఆంగ్లంలో పరీక్షలు రాస్తున్నారు. ఇల్లందకుంట మండలంలో మాతృభాష మీద మక్కువ ఉన్న ఒక్క తెలుగు కుటుంబం గానీ, ఆ కుటుంబంలోని ఏ ఒక్క విద్యార్థినీ, విద్యార్థులు పరీక్ష రాసే వారే లేక కనుమరుగైపోయారు. ఈ మండలంలో 146మంది విద్యార్థినీ, విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో పరీక్షలు రాస్తున్నారు. ఈ నియోజకవర్గంలో 4-5 ఉర్దూ మీడియం పాఠశాలలు ఉన్నప్పటికి ఒకే ఒక్క విద్యార్థినీ పరీక్షలు రాస్తుండడంతో మాతృభాషపై మమకారం ఉన్న ఆ కుటుంబానికి విద్యావంతులు, మాతృభాషపై మమకారం ఉన్న పండితులు చేతులెత్తి నమస్కరిస్తున్నారు. ఇంటర్నేషనల్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ భాషలో మన విద్యార్థినీ విద్యార్థులు రాణించాలి..! జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అన్ని రంగాలలో మరింత రాణించాలి.. అది సాధ్యపడాలంటే జన్మనిచ్చిన తల్లిదండ్రులు మాతృభాషలో ప్రాథమిక విద్య వరకు పరిపూర్ణంగా ఆ మాతృభాష గురించి నేర్చుకున్నప్పుడే అంతర్జాతీయ స్థాయిలో నేర్చుకునే ఇంగ్లీష్ భాషలో రాణిస్తారని ఇప్పుడు రాష్ట్రం, దేశం, విదేశాలలో ఉన్నత రంగాలలో రాణిస్తున్నవారంతా.. మాతృభాషల్లో పరిపూర్ణులైనవారేనని, మాతృభాష పండితులు తెగేసి చెబుతున్నారు. తెలుగు రాష్ట్రంలో రేపు వేలాది సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు నియామకం చేయబోతున్న ప్రభుత్వం నియామకమయ్యే వేలాది మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు గ్రామాలలో, పట్టణాలలో మాయమైపోతున్న మాతృభాషలు తెలుగు, ఉర్దూ మీడియం మూతపడ్డ.. మూతపడబోతున్న పాఠశాలలను తెరిపిస్తారా...? తెరిపించి విద్యను బోధింపజేస్తారా..? లేక ఇంగ్లీష్ మీడియంలో పూర్తి స్థాయిలో బోధించి, రానున్న తరాలకు తెలుగు గడ్డపై తెలుగు కుటుంబాలలో, అటు ఉర్దూ కుటుంబాలలో తల్లిదండ్రుల భాషలో బోధిస్తారా..? మన తెలుగు సంస్కృతి మన వావి వరసలు, మన పండుగలు, మన పర్వదినాలు, మన పురాణ హితిహాసాల గురించి, పిల్లలకు తెలియాలంటే తల్లిదండ్రులు లోతుగా ఆలోచించాలి. అంతకంటే లోతుగా ఏ భాషలో బోధించే ఉపాధ్యాయ, ఉపాధ్యాయులను ప్రభుత్వం నియామకం చేస్తారో..? రాష్ట్ర ప్రభుత్వం తెలుగు అకాడమీ.. ఉర్దూ అకాడమీ.. ఉన్నతభాష విద్యాసంస్థలతో సమాలోచనలు జరపాలని, జరపవల్సిన అవసరం ఉన్నదని, సరైన నిర్ణయం తీసుకోవాలని తెలుగు గడ్డపై పుట్టిన వారందరు కోరుకుంటున్నారు.



Print this page

S.S.C MARCH -2024 -- HALL TICKET ROLL
NO : 2413109639

Regular

KARIMNAGAR
SAFA PARI
SHAIK SAJID ALI
FATHIMA

DATE OF BIRTH:12-12-2008 MEDIUM: URDU GENDER: G
PH: -

1) ALL Papers : 9.30 AM to 12.30 PM, Except Composite Course and Science
2) Composite Course : 9.30 AM to 12.50 PM
3) Science Paper-I and Paper-II : 9.30 AM to 11.00 AM



# రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ను సన్మానించిన సదయ్య

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

నూతనంగా రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నాగరి ప్రీతం ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఆదివారం హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని కులాలకు సామాజిక న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో అన్ని కులాల వారికి ఆర్థికంగా, విద్యాపరంగా సాంఘిక పరంగా అభివృద్ధి పరచాలనే ఉద్దేశ్యంతో అన్ని కులాలకు కార్పొరేషన్లు ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ గా నాగరి ప్రీతం ని నియమించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రీతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా రాష్ట్రంలోని దళితులందరికి ఆర్థికంగా, సాంఘికంగా విద్యాపరంగా అభివృద్ధిలోకి తీసుకురావాలని హుజురాబాద్



నియోజకవర్గంలో దళిత బంధు రెండో విడత ఇవ్వడానికి కృషి చేయాలని మొలుగూరి సదయ్య విజ్ఞప్తి చేశారు.

# నుస్తులాపూర్‌లో డిజిటల్ ల్యాబ్ ను ప్రాంబించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**

మండలంలోని నుస్తులాపూర్ లో ఆదివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,ఆయన సతీమణి డాక్టర్అనురాధ చేతులమీదుగా వారాహి డిజిటల్ ల్యాబ్‌ను ప్రారంబించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ల్యాబ్ నిర్వాకులు బామండ్ల భరత్,బామండ్ల ప్రకాష్,గాజుల అనిల్,అజయ్ లను అబినందించారు.ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి పొందుతూ మరో నలుగురికి ఉపాది కల్పించడం అబినందనీయం అన్నారు.కరీంనగర్ వంటి నగర్లో మాత్రమేఅందుబాటులో ఉండే డిజిటల్ ఫోటో ల్యాబ్ ను నుస్తులాపూర్ లాంటి గ్రామీణ ప్రాంతాల్లో విస్తరించడం కూడా అబినందనీయం అన్నారు.ఇలాంటి నిరుద్యోగ యువతను ఆదరించి ,ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యంపీటీసీ సభ్యులు కొత్త



తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కొత్త రాజీరెడ్డి,మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులుతాజ్‌ద్దీన్,నాయకులు బుధారపు శ్రీనివాస్,కొండల్ రావు,చిరంజివి, మాచర్ల అంజయ్యగౌడ్,వరాల అనిల్‌తదితరులుపాల్గోన్నారు.

# మానకొండూర్ ఎస్సై, ఏఎస్సై బదిలీ

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మానకొండూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై శ్రీకాంత్, ఏఎస్సై భాస్కరచారి బదిలీపై వెళ్లినట్లు ఆదివారం తెలిపారు. ఎస్సైల బదిలిలో భాగంగా శనివారం రాత్రి ఎస్సై శ్రీకాంత్ కామారెడ్డికి వెళ్లినట్లు తెలిపారు. అలాగే మానకొండూర్ ఏఎస్సై భాస్కరచారి కరీంనగర్ టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లినట్లు తెలిపారు. మానకొండూర్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్‌గా భాస్కరచారి 13ఏళ్ల క్రితం బదిలీపై వచ్చారు. మండల ప్రజలకు భాస్కరచారి ఎంతో సేవలందించారు. కానిస్టేబుల్ సంపత్ బదిలీపై వెళ్లినల్లు తెలిపారు.

# వాసవి క్లబ్ చొరవతో నేత్రదానం

**నేరేడుచర్లటౌన్ మార్చి 17 ప్రభాతవార్త**



మృతి చెందిన వ్యక్తి నుండి నేత్రదానం చేసేందుకు నేరేడుచర్ల వాసవీ వనితా క్లబ్‌లు చొరవచూపాయి. నేరేడుచర్ల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి గరిణె పాండు రంగయ్య ఆదివారం తెల్లవారుజామున ఉదయం 5గం.లకు బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా స్వర్గస్థులయ్యారు. నేరేడుచర్ల వాసవీవనితా క్లబ్ సభ్యులు భౌతిక కాయా న్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి ధర్మపత్ని ధనలక్ష్మి కుమారులు గరిణె వాసు, సతీష్, కుమార్తెలు, అల్లుళ్లను నేత్రనిధికి నేత్రాలను దానం చేయాలని కోరగా అంగీకరించారు. మిర్యాలగూడకు చెందిన డైమండ్ నే త్రాలయ వైద్యబృందం నేత్రాలను సేకరించారు. నేత్రదానానికి సహకరించిన పాండురంగయ్య కుటుంబ సభ్యులను ఆర్యవైశ్య సంఘం, వాసవి వనితాక్లబ్‌లు హర్షం వ్యక్తం చేసి పాండురంగయ్య కుటుంబానికి ప్రగాఢ

# ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం

**హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 17 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలోని తిలక్‌నగర్‌లో 14వ వార్డ్‌లోని 229 బూత్‌కు



చెందిన కులకలపల్లి సుధాకర్ కొన్నిరోజుల క్రితం ప్రమాదవశాత్తు కిందపడి కాలు ఎముకవిరగడంతో వైద్యం కోసం వేలరూపాయలు ఖర్చుచేసి ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలిసి కాంగ్రెస్‌పార్టీ బూత్ అధ్యక్షులు కోలపూడి యోహాన్ రూ.2వేలు నగదు, నిత్యావసర వస్తువులు ఆదివారం బాధితునికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కోలపూడి యోహాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న సుధాకర్ ఇబ్బంది పడుతున్న విషయం తెలిసి ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహాయంతో సుధాకర్ కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అం దేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దారపు రామకృష్ణ, దుగ్గి సైదులు, మామిడి అశోక్, కాంతయ్య, ప్రవీణ్, అబ్రహా ం, ప్రేమ్‌చంద్, సైదు లు, నిఖిల్, బాబు, విక్రమ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ బోనాలు సమర్పణ

**గోగువారిగూడెం(మిర్యాలగూడ),మార్చి 17 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మండలంలోని గోగువారిగూడెం గ్రామంలో అదివారం గ్రామస్తులు ముత్యాలమ్మ బోనాలు సమర్పించారు. గత నెల 26న నూతనంగా ముత్యాలమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ట పూజలలో భాగంగా అదివారం గ్రామస్తులు బోనాల మొక్కలు తీర్చుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం గ్రామస్తులంతా బోనాలు తెచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. యాదవులు బేరి చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ భారీగా ర్యాలీతో తరలివెళ్లారు.



# హుజూరాబాద్ వార్త

# చివరి గ్రామాలకు అందిన ఎస్ఆర్ఎస్‌పి సాగు నీరు..

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలంలోని కల్వల ప్రాజెక్టు ద్వారా సాగునీరందక చివరి గ్రామాలైన వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని పోతిరెడ్డిపల్లి, లస్మక్కపల్లి, రామకృష్ణాపూర్, జమ్మికుంట మండలంలోని విలాసాగర్, గోవిందాపూర్, గ్రామాల్లోని పంట పొలాలు ఎండిపోయే ప్రమాదం ఉందని కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ దృష్టికి తీసుకురాగా, ఆ వెంటనే ఎస్ఆర్ఎస్‌పి అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించారు. దీంతో ఆయనకు చివరి ఆయకట్టు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయా గ్రామాల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# నా ఆలోచన నందనాలు - అభిరుచులు పుస్తక ఆవిష్కరణ


**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఆదివారం శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వ ప్రధానాచార్యులు పూజారి అంజయ్య వ్రాసిన పుస్తకం " నా ఆలోచనానందాలు - అభిరుచులు " పుస్తక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, చంద విశ్వనాథం దంపతులు అనేక మంది పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ పూజారి సాంబయ్య 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని సమాజంలో ఉన్నత విలువలు కలిగిన వ్యక్తి అని, జమ్మికుంటలో వేలాది మంది విద్యార్థులకు చక్కని విద్యతో పాటు సంస్కారాన్ని అందించారని, అలాంటి మహానీయుని మా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్వరయ్య, పూర్వ విద్యార్థులు, పూర్వాచార్యులు, హైతేషులు, పోషకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గాలి వానకు నేలకొరిగిన వరి, మొక్కజొన్న పంటలు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలో శనివారం రాత్రి నుండి ఆదివారం తెల్లవారుజామున వరకు కురిసిన గాలివానకు అదే మండలంలోని పోతిరెడ్డిపల్లి, ఎలబాక, కిష్టంపేట తదితర గ్రామాల్లో వరి, మొక్కజొన్న పంటలు నేలకొరిగాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో నెలకొరగడంతో పంటలు నష్టపోయి దిగుబడి పడిపోతున్నందున ప్రభుత్వం వెంటనే సర్వే నిర్వహించి ఆదుకోవాలని జిల్లా హమాలీ సంఘం అధ్యక్షుడు పిల్లి రవి యాదవ్ తో పై గ్రామాల రైతులు కోరుతున్నారు.



## రేవంత్ రెడ్డి,పొన్నం ప్రభాకర్ చిత్ర పటాలకు పాలాభిషేకం



ముస్తాబాద్, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముస్తాబాద్ మండల కేంద్రంలో సిఎం రేవంత్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి చిత్ర పటాలకు కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పాలాభిషేకం నిర్వహించారు. గత ప్రభుత్వంలో గొల్ల కురుమల కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఎన్నో ధర్నాలు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోపే యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కురుమ సంఘం ప్రెసిడెంట్ శీల శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కంతుల భాస్కర్, జిగిరి కుమార్, శీల ప్రశాంత్, కంతుల బాలయ్య, దగ్గు రాజు, జిగిరి చంద్రం, గంగాల బాలయ్య తదితరులున్నారు.

## దెబ్బతిన్న పంటలనను పరిశీలించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు



ముస్తాబాద్, ప్రభాతవార్త:

శనివారం కురిసిన వడగండ్ల వానకు ముస్తాబాద్ మండలంలోని గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎళ్ల బాల్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంతోపాటు చీకోడు, చిప్పలపల్లి, నామాపూర్, గోపాలపల్లితోపాటు పలు గ్రామాల్లో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి వడగండ్ల వానలకు కొంత మేర పంటలు దెబ్బ తిన్నాయని, వాటిని పరిశీలించి పంట నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం ద్వారా న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు తాడేపు కొమురయ్య, నామాపూర్, చిప్పలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గన్నె భాను రెడ్డి, బాపు రెడ్డి, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, కరుణాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్, సత్యం గౌడ్, దశరథం, డాక్టర్ శ్రీను, చంద్రం, రాజయ్య, చందు యాదవ్, శ్రీను, కుమార్, నవీన్, వంశీ, దీపక్, కల్యాణ్, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యునికి సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యుడు గోదావరిఖనికి చెందిన వడ్డేపల్లి రాంచందర్‌ను ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యునిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం గోదావరిఖనికి వచ్చిన సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో యైటింక్లయిన్‌కాలనీకి చెందిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా నిర్మాణ కమిటీ బాధ్యులు బూడిద సమ్మయ్య, మేకల సురేష్, మంథని రాజయ్య, కండె లక్ష్మయ్య, కనకం సదానందం, అనిల్ కుమార్ తదితరులు ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సత్కరించారు.



## సమస్యలపై హెచ్ఓడికి ఏఐటియుసి నేతల వినతి



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 పరిధి ఓసిపి 3 సిహెచ్‌పిని ఏఐటియుసి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సిహెచ్‌పిలో ఉన్న సమస్యలపై హెచ్ఓడికి ఏఐటియుసి నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్మికులు కోల్ డస్ట్‌తో శ్వాస తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందని, డస్ట్‌ను ఫైర్ కోల్‌ను పూర్తిగా నియంత్రించాలని, ఫీడర్ క్యాబిన్‌లో ఏసిలను వెంటనే ఏర్పాటు చేయాలని, కార్మికులకు చల్లని తాగునీరు అందించేందుకు వాటర్ కూలర్ (ఫ్రిడ్జ్)ను వెంటనే ఏర్పాటు చేయాలని, సర్ఫేస్ ఐఆర్ ఫీడర్‌లో రక్షణ చర్యలు తీసుకోవాలని, పెరిగిన మ్యాన్ పవర్‌కు తగినట్లుగా ప్లేడేలు పెంచాలని కోరారు. వీటితోపాటు పెండింగ్‌లో ఉన్న యాక్టింగ్ ప్రమోషన్స్ ఇవ్వాలని ఈ వినతి ద్వారా కోరారు. వినతి అందించిన వారిలో ఆర్జీ 2 ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్, అసిస్టెంట్ కార్యదర్శులు బి.శ్యాంసన్, గంధం సాంబ శివ రావు, ఫిట్ సెక్రటరీ సెగ్గం శంకర్, అసిస్టెంట్ సెక్రటరీ అల్లి రమేష్, రాజ్‌కుమార్, ఐ.సత్యం తదితరులున్నారు.

## అభివృద్ధి పేరుతో తరలించడం సరైంది కాదు



గోదావరిఖని, ప్రభాతవార్త.

కార్పొరేషన్ అభివృద్ధి పేరుతో సింగరేణి కార్మిక కుటుంబాలను తరలించడం సరైన విధానం కాదని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. ఆదివారం డైరెక్టర్ పా ఎన్‌వికె శ్రీనివాస్‌కు ఆయన వినతి పత్రాన ఇన ఇచ్చిన అనంతరం మాట్లాడారు. సింగరేణి క్వార్టర్స్ నివాస ప్రాంతాలైన సంస్థలో 30 సంవత్సరాల నుంచి నివాసం, క్వార్టర్ అలాట్‌మెంట్ సంస్థ ద్వారా తీసుకొని నివసిస్తున్న న్యూ అశోక్ నుంచి కల్యాణ్‌నగర్, ఓల్డ్ అశోక్ ఎదురుగా వికె రెడ్డి స్వీట్ హౌస్ నుంచి మసీద్ టర్నింగ్ వరకు ప్రభుత్వం అభివృద్ధి పేరిట కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న విధానాలను ఖండించారు. ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వాలు మారిన కొద్ది నిబంధనలు మార్చి కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడటం హాస్యాస్పదమని అన్నారు. కార్మిక నివాస ప్రాంతాలైన క్వార్టర్స్ మినహాయించి ప్రభుత్వ అభివృద్ధికార్యక్రమాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## మహానగరాలకు ధీటుగా గోదావరిఖనిలో ఘనంగా సాగరిక ఫర్నిచర్ మాల్ ప్రారంభోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త.

మహనగరాలకు ధీటుగా 15వేల చదరపు అడుగులలో గోదావరిఖనిలో అతి పెద్ద సెంచరీ మాట్రెస్, ఎలక్ట్రానిక్ షోరూం, ఫర్నిచర్ మాల్ సాగరిక ఫర్నిచర్ మాల్ అండ్ ఎలక్ట్రానిక్స్ షోరూం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా సెల్కో కంపెనీ జోనల్ మేనేజర్ సంతోష్ మిత్రా, స్థానిక కార్పొరేటర్‌మంచికట్ల దయాకర్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సాగరిక గ్రూప్ చైర్మన్ తిరుపతి, మేనేజింగ్ డైరెక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ తమ వద్ద వినియోగదారులకు



నచ్చిన విధంగా సోఫాస్, పరుపులు, డ్రెస్సింగ్ టేబుల్, ఆఫీస్ టేబుల్స్, కబోర్డ్స్, టివి క్యాబినేట్స్ కస్టమైజేషన్‌గా తయారు చేసి ఇవ్వబడుతాయని, సోఫాస్ డైరెక్టుగా ఫ్యాక్టరీ టూ హోమ్‌కు నచ్చిన విధంగా ఇంటికి తగిన విధంగా వెయ్యి కల్స్‌లో అందుబాటులో ఉన్నాయని, పెళ్లికి కావాల్సిన ఫర్నిచర్స్, స్టీల్ సామాన్లు, ఎలక్ట్రానిక్స్ హోల్ సేల్ రేట్స్‌కు అమ్మడం జరుగుతుందని, వినియోగదారులు సందర్శించాలని కోరారు. కార్యక్రమంలో పలు పక్షాల బాధ్యులు దయానంద్ గాంధీ, సురభి శ్రీధర్, ఆడేపు శ్రీను, అశోక్ రావు, శివ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు



చందుర్తి, ప్రభాతవార్త:

ఈ నెల 18వ తేదీ సోమవారం నుంచి 30వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు చందుర్తి, రుద్రంగి మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చందుర్తి మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ చందుర్తి మండలంలో 10 జిల్లా పరిషత్ పాఠశాలలు, ఒకటి కస్తూర్బా పాఠశాలలో 194 విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు, వీరికి చందుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రుద్రంగి మండలంలో రెండు జిల్లా పరిషత్ పాఠశాలలు, రెండు ప్రైవేట్ పాఠశాలలు, ఒక కస్తూర్బా పాఠశాలలో మొత్తం 204 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు ఆయన తెలిపారు. వీరికి రుద్రంగి జిల్లా పరిషత్ పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి అరగంట ముందు రావాలని, పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరిగిందని అన్నారు.

## చందుర్తి సిఐగా వెంకటేశ్వర్లు



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి సిఐగా గాండ్ల వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ సిఐగా పని చేసిన కిరణ్ కుమార్ విఆర్‌కు బదిలీ కాగా, ఆయన స్థానంలో జగిత్యాల జిల్లాలో ఎస్‌బిలో సిఐగా పని చేస్తున్న వెంకటేశ్వర్లును చందుర్తి సిఐగా బదిలీ చేయగా, బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. చందుర్తి సర్కిల్ పరిధిలో చందుర్తి, రుద్రంగి, కోనరావుపేట మండలాల్లో ప్రజలకు ఎవైనా సమస్యలుంటే నేరుగా సర్కిల్ కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు. అనంతరం నూతనంగా వచ్చిన సిఐ వెంకటేశ్వర్లుకు ఎస్ఐ శ్రీకాంత్ మొక్క అందజేసి, స్వాగతం పలికారు.

## ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్‌కు ఘన సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్‌గా ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నియమితులయ్యారు. సుమారు 40 ఏళ్ళ కార్మిక రంగంలో సేవలందించినందుకు గాను ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజ్‌బోర్డు అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా పదవిని అప్పగించింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్‌గా నియమితులైన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌కు యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లు నర్సింహా రెడ్డి, ధర్మపురి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వడ్డెపల్లి దాస్, కేంద్ర నాయకులు బత్తుల పోశయయ్య, ఏట్టం క్రిష్ణ, కె.సదానందం, వైస్ ప్రెసిడెంట్ ఆర్జీ 1 బ్రాంచి నాయకులు బూర జగన్మోహన్, సాగర్, నాగరాజు, గడ్డం వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, పుట్ట రమేష్, మండ రమేష్, పోలు భాస్కర్, తాళ్ల కుమార్, ఎస్.నర్సయ్య, దాసరి నర్సయ్య, రాజ్‌కుమార్, సంపత్, మహేష్, రాజశేఖర్, సోమ తదితరులు అభినందనలు తెలియజేస్తూ, శాలువా కప్పి, పూలమాలలు వేసి, పూలబొకే అందజేసి ఘనంగా సత్కరించారు.

# నేటి నుండి పదవ తరగతి పరీక్షలు

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అధికారులు

పెన్‌పహాడ్,17మార్చి,(ప్రభాతవార్త):



మండలంలో నేటి నుండి వచ్చే నెల 2 వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగనున్నాయి. మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.అందులో జెడ్పీహెచ్‌ఎస్ పెన్‌పహాడ్ పరీక్షా కేంద్రంలో 230మంది,ఎంపిపిఎస్ పెన్‌పహాడ్ పరీక్షా కేంద్రంలో 95 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు.రెండు పరీక్ష కేంద్రాల్లో కలిపి మొతతనం 325 మంది పరీక్షలు రాస్తున్నట్లు, ఈ పరీక్షలు ఉదయం 9గంటల నుండి మద్యాహ్నం 12:30 వరకు నిర్వహించబడుతుందని ఎంఈవో నకిరికంటి రవి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులంతా గంట ముందుగానే ఉదయం 8:30లోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు.ఈ రెండు పరీక్షా కేంద్రాలలో 17మంది ఇన్విజిలేటర్లు,ఇద్దరు చీఫ్‌సూపరిండెంట్‌లు,ఇద్దరు డిపార్ట్‌మెంట్‌ల అధికారులు,ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్‌లు పరీక్ష విధుల కోసం కేటాయించబడినట్లు తెలిపారు.ఈ పరీక్ష కేంద్రాలలో సిసి కెమెరాలు,సరిపడా బెంచీలు,మంచినీటి సౌకర్యం,వి ద్యుత్,టాయిలెట్స్ సౌకర్యం కల్పించడం జరిగిందని,పరీక్షా కేంద్రాలను గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో పరిశుభ్రం చేయించినట్లు తెలిపారు.నేటి నుండి ప్రారంభం అయ్యే ఈ పబ్లిక్ పరీక్షలకు రెండు పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి,ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు,ఏపివో రవిలు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని,జీరాక్స్ సెంటర్‌లను మూసివేయాలని,ఈ రెండు సెంటర్‌లలో మెడికల్ ఆఫీసర్ సహకారంతో మెడికల్ సిబ్బంది ,అత్యవసర మందులు ఏర్పాటు చేయాలని తెలిపారు.

## ఎన్నికల కోడ్ అమలు చేసిన అధికారులు

పెన్‌పహాడ్,17మార్చి,(ప్రభాతవార్త):

మే 13న జరిగనున్న పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికోడ్‌ను మండల తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి , ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు, ఏపివో రవిలు అమలు చేసేందుకు ఆదివారం చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీలకు చెందిన దిమ్మెలకు ముసుగులతో కప్పివేయడం, ఫెక్సీలను తొలగించడం లాంటివి గ్రామ పంచాయతీ సిబ్బందితో చేయించారు.అదేవిదంగా సిసి కెమెరాల పని తీరును పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌ను ఎవరూ ఉల్లంఘించవద్దని, ఎన్నికలు పూర్తయ్యేవరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూసుకోవాలని పోలీస్




సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివ,సిబ్బంది శ్రవణ్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి నిధులతో 400 వీధిలైట్ల ఏర్పాటు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిధుల సహకారంతో 40 వీధిలైట్లను ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పసుల సత్యనారాయణ యాదవ్ తెటలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రానికి అడగగానే వీధిలైట్లను మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కోట విజయ్, ఆంజనేయులు, కారోబార్ యదిరెడ్డి, కరెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజాపేటలో 390 మంది ఎస్‌ఎస్సి పరీక్షకు హాజరు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని మూడు పరీక్ష కేంద్రాలలో నేటి నుండి జరగనున్న ఎస్‌ఎస్సి పరీక్షలకు 390 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. మొత్తం 13 ప్రభుత్వ, 2 ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు, మూడు పరీక్షా కేంద్రాలైన రఘునాథపురంలో 90 మంది, రాజాపేట బాలుర పాఠశాలలో 160 మంది, బాలికల పాఠశాలలో 140 మంది హాజరుకానున్నట్లు, ఉదయం 9:30 నుండి 12:30 వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, గంట ముందు పరీక్షా సెంటర్‌కు హాజరుకావాలని అధికారులు చెప్పారు. పరీక్ష సమయంలో సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో కేసీఆర్ ఫంక్షన్ హాల్‌లో 1999-2000 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులకు సన్మానం చేసి షీల్డ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో గంగరాజుల రామకృష్ణ రాజు, అబ్దుల్ కృష్ణ, రమేష్, విజయ్, రాజు, కాటమయ్య, పాషా, ఉమా, దయాకర్, రాణి, ఉమారాణి, స్రవంతి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గోసుల రాములు, ఉపాధ్యక్షులుగా పాముల మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా లెంకల రాజు, తునికి కృష్ణ, కోశాధికారిగా ఏడుమూళ్ల మహేష్, పాముల రవి, ప్రచార కార్యదర్శులుగా సుక్క సుమన్, బూస శ్రవణ్, జంగిటి ప్రసాద్, సభ్యులుగా ఇంద్రపాల శ్రీను, పాముల రామచంద్రం, ఊర్ల భాస్కర్, జాలిగామ స్వామి, ఇంద్రపాల కృష్ణ, చింతపండు చంద్రమౌళి, పాముల రమేష్, పగిడిపల్లి రాజును ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.



## ప్రాచీన కలలను, సాంస్కృతిక కార్యక్రమాలను ఆదరించి, ప్రోత్సహించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

ప్రాచీన కలలను, సాంస్కృతిక కార్యక్రమాలను ఆదరించి ప్రోత్సహించాలని కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు బాలు యాదవ్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న చిందు యక్షగానం, సాంస్కృతిక కార్యక్రమానికి రూ.5వేల విరాళాన్ని ఆదివారం అందజేశారు. అన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలి

### తహసీల్దార్ శ్రీనివాస్‌రావు

నూతనకల్,17మార్చి,(ప్రభాతవార్త):



ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రావు,ఎంపిడివో సునీతలు అన్నారు.ఆదివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల రాజకీయ నాయకుల ఫోటోలను,వాల్ పోస్టర్లను తొలగించడం జరిగిందని తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాలలో ఎలాంటి రాజకీయ పోస్టర్లుగాని,ఫ్లెక్సీలుగాని ఏర్పాటు చేయవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ ప్రసాద్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన దామోదర్‌రెడ్డి

పెన్‌పహాడ్,17మార్చి,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు పెదపోలు వెంకటేశ్వర్లు కనకదుర్గ కుమారుడు ,యూత్ కాంగ్రెస్ నాయకుడు పెద్దపోలు సునీల్,గౌతమి వివాహ వేడుక మండల కేంద్రంలోని సత్యా గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించగా, మాజి మంత్రి ,సూర్యాపేట జిల్లా ఇన్చార్‌జ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి విచ్చేసి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి,మార్కెట్ చైర్మెన్ కొప్పుల వేనారెడ్డి,మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశయ్య,దూపాడ్ గ్రామశాఖ అధ్యక్షులు దొంగరి సైదులు,దొంగరి జనార్ధన్,ఎన్‌ఎస్‌యుఐ మండల అధ్యక్షులు పిన్నని సందీప్,దాచేపల్లి భరత్,తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

పెన్‌పహాడ్,17మార్చి,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని మాచారం గ్రామంలో పేకాట ఆడుతున్న ఆరుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ పెరిక రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం వాహనాలు తనిఖీలలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా, అందిన విశ్వసనీయ సమాచారం మేరకు హుజూర్ నగర్‌కు చెందిన మారిపెల్లి ఉదయ్,బండి అశోక్ కుమార్,బెల్లంకొండ సైదులు,కోదాడకు చెందిన గంధం సాయికృష్ణ,జగ్గయ్యపేటకు మండలం షేర్ మహ్మద్‌పేటకు చెందిన మార్తి సురేంద్ర,అదే మండలానికి చెందిన కచ్చుగంటి శివకృష్ణలు పేకాట ఆడుతుండగా పటుటకుని వారి వద్దనుండి రూ.5,600 రికవరీ చేసి అరెస్టు చేసినట్లు తలిపారు.

# జాతీయ లోక్ ఆదాలత్ విజయవంతం

**ఖమ్మంలీగల్, మార్చి17, ప్రభాతవార్త:-**
ఖమ మ్మంజిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ఎస్.జగ్జీవన్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 3,97,227 కేసులు పరిష్కర మయ్యాయి. లోక్ అదాలత్ విజయవంతానికి గాను సంస్థ కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా గత నెలలోనే జాతీయ లోక్ అదాలత్ బెంచిలను ఏర్పాటు చేయగా మార్చి1 నుంచి ముందస్తు లోక్ అదాలత్ పరిష్కారాలు ప్రారంబ మయ్యాయి. మొదటి అదనపు జిల్లా న్యాయ మూర్తి కె.ఉమాదేవి 541 విద్యుత్ చౌర్యం కేసులను పరిష్కరించారు. మూడవ అదనపు జిల్లా జడ్జి డి.రాంప్రసాదరావు మోటరు వాహన ప్రమాద కేసులు 55కేసులను పరిష్కరించి బాధితులకు రూ1.02కోట్ల నష్టపరిహారం



ఇప్పించారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ జావేద్ పాషా సివిల్ కేసులను పరిష్కరించడంతో పాటు న్యాయసేవా సంస్థ కార్యదర్శి హోదాలో వివిధ బెంచిలను సమన్వయ పరిచారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి.గోపికా నాగ శ్రావ్య సైబర్ క్రైం కేసులను, బ్యాంకు కేసులతో పాటు మొత్తం 70కేసులను పరిష్కరమయ్యాయి. రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వై.బిందు ప్రియ లోక్ ఆదాలత్ నిర్వహించి 1858 కేసులు పరిష్కరించారు. మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.మాధవి 312 కేసులను జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించారు. ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి ఆర్.శాంతిలత 128 పరిష్కరించారు. మొబైల్ మెజిస్ట్రేట్ బి.రజని అధ్యక్షత వహించిన లోక్ ఆదాలత్ బెంచి 312 కేసులను పరిష్కరించారు. ద్వితియశ్రేణి మెజిస్ట్రేట్ సయ్యద్ సలీం ట్రాఫిక్ కేసులు తదితర పెట్టికేసులు 392510 కేసులను పరిష్క రించారు. సతుపల్లిలో 1052కేసులు, మధిరలో 680కేసులను పరిష్కరించారు. ఈ కార్యక్ర మంలో న్యాయవాదులు మాదిరాజు లక్ష్మినారాయణ, ఎ.విజయరాఘువ, జి.అమర్ నాధ్, వి.అరుణ, ఆర్.వెంకట్, జి.ప్రవీణ్ కుమార్, కె.వి.వి.లక్ష్మి, పి.ఇందిర, ఎస్.జనార్ధన్‌లు లోక్ అదాతల్ సభ్యులుగా వ్యవహరించారు.



## నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం

**-ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతి**

**-పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**



నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. బూర్గంపహాడ్ మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ ప్రైవేట పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. మొత్తం 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 175 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 175 మంది విద్యార్థులు, టిఎస్ఆర్ఎస్ గురుకుల పాఠశాలలో 170 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉప్పుసాక ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 150 మంది విద్యార్థులు అదే పాఠశాలలో పరీక్ష రాయనున్నారు. ఇప్పటికే పరీక్షా కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి సమ్మయ్య తెలిపారు. ప్రథమ చికిత్స కేంద్రాలతో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని తెలియజేశారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్‌లను మూసివేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. 4 సూపరిండెంట్లు 4డి ఓలు, 46 మంది న్విజిలేటర్లు ఆయా సెంటర్‌లలో సిట్టింగ్ స్క్వాడ్‌లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు పర్యవేక్షించనున్నారని తెలియజేశారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి 12:30 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 5 నిమిషాలు ఆలస్యం అయినా అనుమతి ఇవ్వడంతో విద్యార్థులకు 9:35 గంటల వరకు అనుమతి ఉంటుందని పేర్కొన్నారు.

# తప్పుడు పాస్‌పుస్తకాన్ని వెంటనే రద్దు చేయాలి

**బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి**

**విలేకరుల సమావేశంలో బాధితుడు సిద్ది శ్రీనివాసరావు**

**ఖమ్మం, మార్చి17, ప్రభాతవార్త:-**
తాత తండ్రుల నాటి నుండి వారసత్వంగా వస్తూ హద్దులు ఏర్పరచుకున్నటువంటి 07-28 ఎకరాల పట్టాభూమి పాస్‌బుక్‌లోకి ఎక్కింది. ఇంకా హద్దులు కలిగి స్వాదీనంలో ఉన్న 33కుంటల భూమి పాస్‌బుక్‌లోకి ఎంటర్ కాలేదని, ఆ భూమి మా వారసత్వంగా ఉన్నదని అట్టి భూమిని తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేసిన మొరిమేకల వెంకట నారాయణపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం అర్బన్ మండలం, కొత్తగూడెం గ్రామంలోని 14వ డివిజన్‌కు చెందిన సిద్ది శ్రీనివాసరావు అధికారులను వేడుకున్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిద్ది శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం అర్బన్ మండలం కొత్తగూడెం గ్రామం ధంసలాపురం పరిధిలోని మా తాత తండ్రుల నుండి వారసత్వంగా వస్తున్నటువంటి సర్వేనెం:230లో 7ఎకరాల 28కుంటల పట్టా భూమి ఉన్నది. సరిహద్దులు కలిగి స్వాదీనంలో ఉన్నటువంటి 33కుంటల భూమి పాస్‌బుక్‌లోకి ఎక్కని కారణంగా ఆ భూమిని కబ్జా చేసేందుకు మొరిమేకల వెంకటనారాయణ తప్పుడు దృవపత్రాలతో మండల అధికారులను తప్పుదోవ పట్టించి ఫోర్జరి సంతకాలతో రిజిస్ట్రేషన్ చేయించాడని ఆరోపించారు.

గతంలో పనిచేసిన ఖమ్మం అర్బన్ తహాశీల్దారు ఎటువంటి డాక్యుమెంట్లు పరిశీలించకుండా మొరిమేకల వెంకటనారాయణకు పాస్‌బుక్‌లు ఇచ్చారని ఇది సరైన పద్దతి కాదని సిద్ది శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు



విరుద్దంగా తదుపరి తహాశీల్దార్ 2021న నాల కన్వర్షన్ చేశారని దాని ఆధారంగా లోకేషన్ మార్పు చేసి బోరు, ఇల్లు, ఉన్నా కూడా చూపించకుండా ఎటువంటి ఎల్ఆర్ఎస్ పర్మిషన్ లేకుండా తన కుమారుడికి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. ధరణిలో ఉన్న లోపాలను ఆసరాగా చేసుకొని పథకం ప్రకారం ఆ భూమి తనకు దక్కకుండా పోతుందని తన కుమారుడికి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయడం ఎంత వరకు సబమని ఆరోపించారు. జరిగిన పరిణామాలపై 2023 డిసెంబర్ 13న కోర్టు ఆదేశాల మేరకు సదరువ్యక్తి, తన కుమారుడుపై 479/2023న వారిపై ఎఫ్ఐఆర్ కేసు నమోదు అయిందని తెలిపారు. జనవరి3, 2024న తన కుమారుడికి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ఇట్టి విషయంపై సదరు వ్యక్తులను విచారించి కఠినచర్యలు తీసుకోవాలని వారి నుంచి నాకు ప్రాణహాని ఉందని అనుక్షణం భయపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా జారీ చేసిన పాస్‌బుక్‌ను తక్షణమే రద్దు చేయాలని తప్పుడు కేసులు మాపై బనాయించి మాపై బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. సాక్షులు వల్ల మాకు ప్రాణహాని ఉందని ఆరోపించారు. ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేసి నాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# వేములవాడ వార్త

వేములవాడ, కోనారావుపేట, చందుర్తి, రుద్రంగి, బోయినపల్లి, వేములవాడ రూరల్

## ఘనంగా ఏనుగు మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:**
వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామంలో జనహృదయ నేత, పేద ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే వ్యక్తి... ఆపద ఉందంటే తన వంతు సహాయంగా ఆదుకునే వ్యక్తి.... యూత్ నాయకులకు ఆదర్శంగా నిలిచే యువ నాయకుడు, అన్న అంటే అప్యాయంగా పలకరించే స్నేహశీలి, నియోజకవర్గ స్థాయిలో ఏ కార్యక్రమమైనా, ఆపదైనా, సంపదైనా హాజరై వారికి భరోసానిచ్చి ఆనందాన్ని ఇచ్చే వ్యక్తి... టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షులు కచ్చు పరశురాములు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా, మాజీ సర్పంచ్ తంపుల సుమన్, టిఆర్ఎస్ యువ నాయకులు చెట్టిపల్లి నరేష్ పటేల్, జంగం చంద్రమౌళి, గోపు సంజీవ్, మ్యాకల తిరుపతి, గుంట బాలయ్య, గ్రామ యువకులు గుంట శ్రీను, మ్యాకల నాగరాజు, అనిల్, రొండి నవీన్, శెట్టిపల్లి నాగయ్య, సాయిల పరుశురాములు, గుంట శ్రీరామ్, వేణు, గ్రామ ప్రజలు గుంట మల్లయ్య, బండి శంకరయ్య, శేట్టిపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్

**-తొలగిస్తున్న పార్టీల ఫ్లెక్సీలు**

**భద్రాచలంటౌన్, మార్చి17, ప్రభాతవార్త :**



లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో పట్ట ణంలోని వివిధ గ్రామాలలో ఆదివారం అధికారులు ఎన్నికల కోడ్ అమలుపై దృష్టి సారించారు. వివిధ పార్టీల ఫెక్సీలను తొలగించారు. గోడలపై రాసిన పెయిం టింగ్‌లను, వివిధ పార్టీల ప్రజాప్రతినిధుల ఫోటోలను కార్యాలయాల్లో ఉండకుండా తొలగించారు. విగ్రహాలకు, స్థూపాలకు ముసుగులు వేశారు. కలెక్టర్, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్ అమలుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ప్రత్యేక అధికారి కే.చంద్రశేఖర్, మేజర్ గ్రామపంచాయతీ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరాలు తదితరులు పాల్గొన్నారు.

## కట్టపల్లి భవానికి పలువురు నివాళులు

**కార్పొరేషన్, మార్చి17, ప్రభాతవార్త:-**



నగరంలోని శాంతి నగర్ హైస్కూల్ అండ్ కాలేజి పూర్వ విద్యార్దుల సంఘ బాధ్యుడు సిహెచ్ భవాని ప్రసాద్ అత్తగారైన కట్టపల్లి భవాని ఆకాల మరణం చెందారు. వారి మరణవార్త విని భవాని ప్రసాద్ భార్య ఉషరేఖ తన తల్లికి తల కొరివి పెట్టి తనను పెంచినందుకు ఆమె రుణం తీర్చుకున్నారు. దీనికి ఒక మహిళ తల కొరివి పెట్టడం గొప్ప విశేషమని పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మన సంఘ గౌరవ అద్యక్షులు కర్నాటి కృష్ణ, అధ్యక్షులు బోగగిరి, వుమ్మనేని రాంబాబు, అనుసూరి చంద్రశేఖర్ నివాళులు అర్పించారు.

# మానేరు నదిపైన వంతెన నిర్మాణానికి రూ.100కోట్లతో ప్రతిపాదనలు

### వెంకటాపూర్ క్రాస్‌రోడ్డు నుండి డబల్‌రోడ్డు నిర్మాణం

### తగ్గనున్న మంథని, కాళేశ్వరం దూర బారం





**మంథని - ప్రభాతవార్త**


మంథని మండలంలోని వెంకటాపూర్ క్రాస్‌రోడ్డు నుండి దామెరకుంట వరకు డబల్‌రోడ్డు నిర్మాణంతో పాటు మానేరు నదిపైన వంతెన నిర్మాణానికి రూ. 100కోట్లతో అధికారులు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించారు. అడవిసోమన్ పల్లి వద్ద మానేరు నదిపైన వంతెన నిర్మాణం కాక ముందు మంథని ప్రాంతానికి మానేరునది అవతలి ప్రాంతానికి వెళ్లటానికి ప్రజలు వెంకటాపూర్ నుండి మానేరు నదిపైన ఎడ్లబండ్లపైన దాటి దామెరకుంట మీదుగా కాళేశ్వరం, మహాదేవపూర్, కాటారం వెళ్లే వారు. మానేరు నదిపైన అడవిసోమన్‌పల్లి వద్ద వంతెన నిర్మాణం పివి నరసింహారావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నిర్మించగా అప్పటినుండి ఈ ప్రాంత ప్రజలు వాహనాలపైన తూర్పు ప్రాంతానికి వెలుతున్నారు. ప్రస్తుతం మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు వెంకటాపూర్ మీదుగా దామెరకుంటకు వెళ్లటానికి మానేరు నదిపైన వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పెట్టడంతో ఈ ప్రాంత ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ వంతెన నిర్మాణం జరుగుతే మంథని నుండి కాళేశ్వరానికి తక్కువ సమయంలో చేరుకునే అవకాశం ఉంది. వెంకటాపూర్, దామెరకుంట,అన్నారం మీదుగా కాళేశ్వరం చేరుకునే అవకాశం ఉంది దామెరుకుంట మీదుగా కాళేశ్వరం వెళితే దాదాపు 30 కిలోమీటర్లు తగ్గే అవకాశం ఉంది. వెంకటాపూర్ క్రాస్ రోడ్డును సుందరీకరణ చేయటానికి మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక నిదులు కేటాయించటంతో ఈ ప్రాంతం సుందరంగా కనిపించే అవకాశం ఉంది. అదేవిదంగా వెంకటాపూర్ క్రాస్‌రోడ్డు వద్ద గతంలో అనేక ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఈనేపథ్యంలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక శ్రద్ద చూపెట్టి వెంకటాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఫౌంటేన్‌ను అందంగా ఏర్పాటు చేసి లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయనున్నారు. వెంకటాపూర్ క్రాస్‌రోడ్డునుండి మానేరు నదివరకు డబల్‌రోడ్డు నిర్మాణం చేపట్టనుండటంతో ఈప్రాంతం త్వరతిత గతిన అభివృద్ది చెందే అవకాశం ఉంది. అటవీప్రాంతంలో ఉన్న ఈ గ్రామాలు మానేరు నదిపైన వంతెన నిర్మాణంతో అభివృద్ధి దిశగా పయనించనున్నది.

**ఆరెంద, వెంకటాపూర్ ప్రజల చిరకాల కోరిక తీరనున్నది**

**మండల వైస్ ఎంపిపి కొమ్మిడి స్వరూప్‌రెడ్డి**

మంథని మండలం వెంకటాపూర్, ఆరెంద గ్రామాల ప్రజల చిరకాల కోరిక మానేరు నదిపైన వంతెన నిర్మాణంతో తీరనున్నదని ఆరెంద ఎంపిటిసి మండల వైస్‌ఎంపిపి కొమ్మిడి స్వరూప్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుకు గతంలో నుండి పలు సార్లు మానేరు నదిపైన వంతెన నిర్మాణం చేపట్టాలని తాము విజ్ఞప్తులు చేశామని ఎన్నికల సమయంలో కూడ నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా వంతెన నిర్మాణం చేపట్టుతామని తమకు హామి ఇచా ్చరని ప్రస్తుతం మంత్రి శ్రీధరాబాబు తమ చిరకాల కోరికను నేరవేర్చటానికి మానేరు నదిపైన వంతెన నిర్మానానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆయన తెలిపారు. వెంకటాపూర్ క్రాస్‌రోడ్డు నుండి మానేరు నది వరకు డబుల్‌రోడ్డుతో పాటు మానేరు నదిపైన వంతెన నిర్మాణంతో తమ ప్రాంతం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని భూముల ధరలు పెరుగుతాయాని రియల్‌ఎస్టేట్ వ్యాపారం పెరుగుతుందన్నారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను మంత్రి శ్రీదర్‌బాబు నేరవేరుస్తున్నందుకు తామంతా రుణపడి ఉంటామని వెంకటాపూర్ నుండి మానేరు నదివరకు డబుల్‌రోడ్డు నిర్మాణంతో పాటు మానేరునదిపైన వంతెన నిర్మాణం చేపట్టనున్నందుకు మం త్రికి ఆయన ఆరెంద, వెంకటాపూర్ గ్రామస్థుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# మంథని వార్త



మంథని, మంథని ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి

## ఫ్లెక్సీలను తొలగించిన మున్సిపల్ కమీషనర్





**మంథని - ప్రభాతవార్త**

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలోఎన్నికల కోడ్ అమలు అవుతున్నందున మంథని పట్టణంలో ఉన్న వివిధ పార్టీల ఫ్లెక్సీలను గోడలపైన ఉన్న పోస్టర్లను ఆదివారం మున్సిపల్ కమీషనర్ గుట్ట ల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో తొలగించారు. పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఉన్న వివిధ పార్టీల ఫ్లెకీ ్సలను తొలగించటంతో పాటు మాజీ స్పీకర్ శ్రీపాదరావు, మాజీ ప్రధాని పివి నరసింహారావు, మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి విగ్రహాలకు ముసుగు వేశారు అదేవిధంగా గోదలపైన ఉన్న వివిధ పార్టీల రాతలను, జెండా గద్దెలకు తెల్లరంగు వేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీల పోస్టర్లు, ఫ్లెక్సీలను తొలగించటంతోపాటు రాజకీయ నాయకుల విగ్రహాలకు, శిలాఫలాకాలకు ముసుగులు వేయటం జరిగిందన్నారు.

## గాయత్రి డిగ్రీ, పీజి కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

జిల్లాలోని మారేడుగొండ గ్రామంలో స్థానిక గాయత్రి డిగ్రీ, పిజి కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరం ఆదివారం ముగింది. శిబిరంలో 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎఎస్ఐ డి.రవీంద్ర రావు, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహిత కొండ రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ మనిషి కష్టపడితే డబ్బులు, దాని అంతట అదే వస్తుందని, ఎన్ఎస్ఎస్ స్పెషల్ కా ్యంప్ ద్వారా విద్యార్థులకు సమాజంలో నాయకత్వ లక్షణాలు అలవర్చుకుంటారని, ఇప్పటి యువకులు సోషల్ మీడియా ద్వారా చెడు దారిన పడుతున్నామని, మంచి మార్గంలో వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ఎఎస్ఐ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు గురి కాకుండా దూరంగా ఉండాలని, విద్యార్థులు సామాజిక సేవ, కార్మిక సేవ అలవర్చుకోవాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహిత కొండ రవి యాదవ్ మాట్లాడుతూ నేటి యువత చెడు మార్గంలో వెళ్లకుండా స్వామి వివేక నంద బాటలో నడిచి స్వార్థాన్ని విడిచి నిస్వార్థ సేవలో ముందుండాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అతిథులకు ఈ సందర్భంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఎ.సమద్, అధ్యాపకురాలు ఆమని, ఎన్ఎస్ వాలంటరీస్ పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు.. రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### పంట నష్టాన్ని పరిశీలించిన కెకె మహేందర్‌రెడ్డి


**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



రైతులు అధైర్య పడవద్దు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి అన్నారు. వడగళ్ల బీభత్సానికి గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాలలో జరిగిన పంట నష్టాన్ని ఆదివారం పరిశీలించి రైతులకు మనోధైర్యాన్ని కల్పించారు. శనివారం సాయంత్రం ఈదురు గాలులతో భారిగా కురిసిన వడగళ్ల వర్షానికి నేలకొరిగి నష్టపోయిన మండల పరిధిలోని పొన్నాలపల్లి, దమ్మన్నపేట, నాగంపేట, మల్లారెడ్డిపేట, గోరంటాల, గజసింగవరం గ్రామాలలోని పంట పొలాలను కెకె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాలంగా కురిసిన వర్షాలకు భారిగానే నష్టం జరిగిందని. రైతులు ఎవ్వరూ మనోధైర్యాన్ని కొల్పోయి అధైర్య పడవద్దన్నారు. నష్టపోయిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుంచి రైతుల పక్షానే నిలబడుతుందన్నారు. జరిగిన నష్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో పాటు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు సహాయం అందే విధంగా బాధ్యత తీసుకుంటానని రైతులకు భరోసా కల్పించారు. పెద్ద ఎత్తున వడగళ్ల వాన కురియడంతో పలు గ్రామాలలో పొట్ట దశలో ఉన్న పంట పొలాలకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని మండల వ్యాప్తంగా ఎంత మెర నష్టం జరిగిందో ఇప్పుడే ఏమి చెప్పలేమని, రెండు రోజులు గడిస్తే కాని పంట నష్టం అంచనా వేయవచ్చునన్నారు. మండల వ్యాప్తంగా జరిగిన పంట నష్టంపై అధికారులచే సమగ్ర సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. పంట నష్టం జరిగిన ప్రతి రైతుకు సహాయం అందేలా కృషి చేస్తానన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్, సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజువీర్, ఎంపీటీసీ లక్కిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ఎఈఓ అనూష, నాయకులు ఎర్ర నర్స య్య, వేషాల వెంకటి,జంగం రాజు రైతులు బోయన్నగారి లింగం, కోటయ్యగారి కృష్ణరెడ్డి, రమేష్‌రెడ్డి, లింగారెడ్డిలతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# మూలన మురుగుతున్న బతుకమ్మ చీరలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



తెలంగాణలోని ప్రతి ఆడపడుచు సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో బతుకమ్మ పర్వదినం పురస్కరించుకుని గత ప్రభుత్వం మహిళలకు పంపిణీకి తలపెట్టిన బతుకమ్మ చీరలు గంభీరావుపేట మండల కేంద్రంలో పంచకుండా నిరూపయోగం పడి ఉన్నాయి. మేజర్ పంచాయతీ కార్యాలయంలోని ఒక గదిలోని మూలన బతుకమ్మ చీరలు మురుగుతున్నాయి. మండల కేంద్రానికి 3125 బతుకమ్మ చీరలు పంపిణీ జరుగగా, అందులో కేవలం కొంత మంది మహిళలకు మాత్రమే చీరలను అందచేశారు. దాదాపు 70శాతం చీరలు పంపిణీ చేయలేకపోయారు. మండల కేంద్రానికి బతుకమ్మ చీరలు అందిన వెంటనే పంపిణీ చేయకుండా అధికారులు, నాయకులు కొంత నిర్లక్ష్యం వహించడం అందుకు తోడు మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులో జరిగిన అవకతవకలపై లబ్దిదారులు గగ్గోలు పెట్టడం మహిళలకు చీరలు పంచకుండా సిబ్బంది మిన్నకుండిపోయారు. ఆ తదుపరి ఎన్నికల నోటిఫీకేషన్ వెలువడగా చీరలు పంచకుండా గట్టాలకు గట్టాలు మూలన పడవేశారు. బతుకమ్మ పండుగ జరిగి ఐదు నెలలు దాటి, రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో పంచాల్సి న చీరలు ఏమి చేస్తారన్నది తెలియడంలేదు.

**పంచాయతీ కార్యదర్శి వివరణ**

పంపిణీ చేయకుండా ఉన్న బతుకమ్మ చీరల విషయమై పంచాయతీ కార్యదర్శి వినిల్‌రెడ్డిని వివరణ కోరగా ఎన్నికల కోడ్‌తో బతుకమ్మ చీరలు పంచడం నిలిచి పోయిందని తెలిపారు. మహిళలకు పంచకుండా ఉన్న బతుకమ్మ చీరలు పంచడమా లేక ఏమిచేయడమనేది అధికారుల నిర్ణయంపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు.

# పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్ టికెట్ గడ్డం వంశీకృష్ణకే ఇవ్వాలి



గోదావరిఖని, ప్రభాతవార్త.

పెద్దపల్లి లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసేందుకు గడ్డం వంశీకృష్ణకే టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ లీడర్ పి.మల్లికార్జున్ ఒక ప్రకటనలో అధిష్టానాన్ని కోరారు. సుదీర్ఘ కాలంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గ అభివృద్ధి కోసం దివంగత మహానేత కాకా వెంకటస్వామి, ఆయన కుమారుడు వివేక్ ఎంతో కృషి చేశారని, వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని వచ్చిన వంశీకృష్ణ పెద్దపల్లి లోక్ సభకు కాంగ్రెస్ తరుపున పోటీ చేస్తే ఎంపీగా గెలుపు సునాయాసమవుతుందని ఆయన పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో బొగ్గు గనుల్లో పని చేసిన సింగరేణి కార్మికులకు పెన్షన్ విధానాన్ని కాకా వెంకటస్వామి కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో తీసుకు వచ్చారని, వివేక్ ఎంపీగా ఉన్న సమయంలో మూసివేసిన రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని అప్పటి ప్రధాని మనోహన్ సింగ్‌ను ఒప్పించి రూ.10వేల కోట్ల అప్పును మాఫీ చేయించి, బిఐఎఫ్ఆర్ నుంచి బయటపడేశారని తెలిపారు. దీని వల్లనే నేడు తిరిగి గ్యాస్ ఆధారంగా రామగుండం ఎరువుల కర్మాగారం (ఆర్ఎఫ్‌సిఎల్) ప్రారంభమైందని ఆయన గుర్తు చేశారు. అలాగే పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని రాముగుండం, మంచిర్యాల, పెద్దపల్లి, ఓదెల, బెల్లంపల్లి, మందమర్రి తదితర ప్రాంతాలలో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జీల నిర్మాణం, రోడ్ల విస్తరణకు కాకాతోపాటు వివేక్ ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. విశాక చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పార్లమెంట్ పరిధిలోని చాలా గ్రామాల్లో బోర్‌వెల్‌ల నిర్మాణం చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న నీటి ఎద్దడి సమస్యను తీర్చాలని, వేలాది స్కూళ్లల్లో పిల్లలు కూర్చోవడానికి బెంచీలు కూడా సమకూర్చారని ఆయన తెలిపారు. దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను అమర్చేందుకు వీలుగా గోదావరిఖనిలో లయన్స్ క్లబ్‌కు అనుబంధంగా భవనాన్ని నిర్మించి వివేక్ తన ఉధారతను చాటారని పేర్కొన్నారు. అలాంటి కాకా, వివేక్ కుటుంబ వారసత్వంగా ప్రజా సేవే ప్రధాన లక్ష్యంగా ముందుకు వస్తున్న కాంగ్రెస్ యువ నాయకుడు గడ్డం వంశీకృష్ణకు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని ఆయన అధిష్టానాన్ని కోరారు.

# రిజర్వేషన్లు అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా సంపాదించిన వారు సైతం రిజర్వుడు స్థానాలను ఆశించడం సిగ్గు చేటు

- మాదిగ సామాజిక వర్గానికి చెందిన గజ్జెల కాంతానికే కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలి
- ప్రజా సంఘాల జెఎసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



అంబేద్కర్ ఆశయాలను తమ స్వార్థానికి ఉపయోగించుకొని ఆర్థికంగా ఉన్నత శిఖరాలకు ఎదిగిన వ్యాపారులకు పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని కేటాయించి మాదిగలకు అన్యాయం చేయవద్దని మాదిగ శక్తి వ్యవస్థాపకులు, తెలంగాణ ప్రజా సంఘాల జెఎసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సన్ని మాట్లాడుతూ వ్యాపారాలు, హోదాల కోసం రిజర్వేషన్లను వాడుకునే వారిని దూరం పెట్టాలని, ఉద్యమ నేపథ్యం కలిగిన ప్రజా సంఘాల జెఎసి నాయకుడు గజ్జెల కాంతానికే పెద్దపల్లి పార్లమెంట్ సీట్‌ను ఖరారు చేయాలని అన్నారు. దీనిలో భాగంగా ఇటీవల గాంధీ భవన్‌లో వెయ్యి మాదిగ డప్పులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, ఇతర మంత్రులకు విన్నవించినట్లు తెలిపారు. తెలంగాణలో కుటుంబ పాలనను అంతమొందించేందుకు విధంగానే, కాంగ్రెస్ పార్టీలో సైతం కుటుంబ రాజకీయాలను మట్టిలో కలపాలని డిమాండ్ చేశారు. చాలా ఏళ్లుగా మాదిగలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారన్న ఆయన రానున్న ఎన్నికల్లో గజ్జెల కాంతం అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తే మాదిగలతోపాటు అన్ని వర్గాల మద్దతు కూడా పొందే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. త్వరలో ఎఐసిసి కార్యాలయంముందు మాదిగ డప్పులతో ప్రదర్శన చేపట్టనున్నట్లు వివరించారు. రిజర్వేషన్లను అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా సంపాదించిన వారు సైతం రిజర్వుడు స్థానాలను ఆశించడం సిగ్గుచేటని వివరించారు. మాదిగేతరులకు టికెట్ కేటాయించి, మాదిగలను అణగదొక్కే ప్రయత్నం చేయొద్దని సూచించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రజా సంఘాల జెఎసి జిల్లా అధ్యక్షులు పొన్నం సత్తయ్య గౌడ్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి, శక్తి జిల్లా కన్వీనర్ కళ్లెపల్లి రవి మాదిగ, దూడ భూమయ్య, సముద్రాల అజయ్, గజ్జెల ఆనంద రావు, సుద్దాల లక్ష్మణ్, గోషిక శంకర్, కొయ్యడ వినోద్, చొప్పదండి లక్ష్మణ్, మాచర్ల బబ్లూ, ఆర్లకొండ ఈశ్వర్ దాస్, పల్లూరి నాగరాజు, సతీష్, కె.రవి, గండి గణేష్, కాసరపు కిరణ్, రాచపల్లి సాగర్, సలిగంటి సాగర్, మారంపల్లి సారయ్య, సనీగారపు రాజమల్లయ్య, మహేష్, కొమురమ్మ, బిక్షపతి, నగేష్, సందీప్, శ్రీశైలం, హన్మంతు, లింగయ్య, భూమయ్య, అంజయ్య, కాంతయ్య తదితరులున్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా పని చేయాలి

- మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల
- మోసపూరిత మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్
- జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్
- ముత్తారంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**ముత్తారం, ప్రభాతవార్త.** పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఆదివారం ముత్తారం మండల కేంద్రంలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ మంథని ఇన్‌ఛార్జి, పెద్దపల్లి చైర్మన్ పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాట్లాడారు. మాజీ సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచారని, పల్లెలు పట్టణాలతో పోటీ పడ్డాయని, ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం, తాగు, సాగునీరు అందించిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని, కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలని అబద్ధపు మాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, వంద రోజులని చెప్పి ఏ పథకాన్ని కూడా పూర్తి స్థాయిలో అమలు పరచలేదని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యమని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, వైస్‌ఎంపిపి సుదాటి రవీందర్ రావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు పప్పు స్వరూప, మాజీ ఎంపిపి, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణా రెడ్డి, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, సింగల్ విండో డైరెక్టర్లు, మహిళలు, కార్యకర్తలున్నారు.



# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్యులు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఆర్యవైశ్యులు చిరకాల కోరిక ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు ఆదివారం ఎలిగేడు మండలంలోని ఆయన స్వగృహంలో ఆర్యవైశ్యులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ప్రభుత్వాలు మారిన ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో కార్పొరేషన్ ఏర్పాటు చేసి కాల్వ సుజాతను చైర్మన్‌గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీట్లను పంచారు. ఈ కార్య క్రమంలో ఎలిగేడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు ఎల్లంకి రాజేశం,తాటిపెల్లి సతీష్‌బాబు.మాదూరి మల్లేశం, మల్యాల రమణయ్య,పాత మారుతి,కేశెట్టి విద్యాసాగర్,మండల కోశాధికారి కేశెట్టి నాగభూషణం, లక్ష్మణ్, కుమార్, లింగమూర్తి, రవికుమార్, గంప రాజశేఖర్, గంప రాజశేఖర్, భాస్కర్, తిరుపతయ్య, శ్రీనివాస్, జనార్థన్, పృథ్వి, విక్రమ్, మణికంఠ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# నేటి నుండే పదవతరగతి పరీక్షలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



విద్యార్థులకు తొలిమెట్టిగా భావించే 10వ తరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమవుతున్నాయి. పరీక్షల ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు డివో రమేష్ తెలిపారు. ఎలిగేడు జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగే పరీక్షలకు 88 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేశారు. పదోతరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పరీక్షలకు సన్నద్ధము చేయాలని ప్రభుత్వం ఆదేశాలను కొంతమంది ఉపాధ్యాయులు సంక్రమంగా నిర్వహించ లేదని ఆరోపణలు కూడా ఉన్నాయి. సబ్జెక్టుల వారిగా విద్యార్థులకు సహకారము అందించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచి పాఠశాలకు పేరు తీసుకు రావాలని ఉపాధ్యాయులు రహస్యంగా నిర్ణయం తీసుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం మాల్ ప్రాక్టీస్ జరగకుండా పక్కడ్భందీగా పరీక్షలు నిర్వహిస్తారా లేదా ఉత్తీర్ణత శాతం పాఠశాల పేరు కోసం చూస్తారా వేచి చూడవలసింది.

# వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా ముత్తినేని వీరన్నను ప్రకటించడం హర్షనీయం

ముత్తారం, ప్రభాతవార్త.



రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా పెరిక కులానికి చెందిన ముత్తినేని వీరన్నను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల మాజీ సర్పంచ్ గోవిందుల పద్మ ఆనంద్, పెరిక సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఒక వైపు పెరిక కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా పెరిక కులానికి చెందిన ముత్తినేని వీరన్న ప్రకటించడం రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెరిక కులస్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుందనడానికి ఇది ఒక నిదర్శనమని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి, పరిశ్రమలు, శ్యాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ముత్తారం మండల పెరిక కుల సంఘం కులస్తుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం నాయకులు గొర్ల వెంకన్న, గొర్ల రాజమల్లు, అలిశెట్టి సురేష్, దుండే రాజేందర్, అలిశెట్టి మహేష్, అలిశెట్టి హరిష్ తదితరులున్నారు.

# అకాల వర్షం అపార నష్టం

- వడగళ్ల వానతో నేలరాలిన వరిచేలు-మామిడి
- వందల ఎకరాల్లో పొట్టకొచ్చిన వరిచేలు నేలపాలు
- రైతులకు కన్నీరు మిగిల్చిన వడగళ్లు





**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ప్రకృతి రైతులపై కన్నెర్ర చేసింది. ఆరుగాలం కష్టించి సాగుచేసిన వరి పంట కళ్ల ఎదుటే నేలరాలిపోయింది. మరో నెల రోజుల్లో పంటలు చేతికి వచ్చే సమయానికి వడగళ్ల వాన రైతులకు కన్నీరు మిగిల్చింది. గంభీరావుపేట మండలంలో శనివారం సాయంత్రం కురిసిన వడగళ్ల బీభత్సం ప్రాంత రైతులను అతులాకుతులం చేసింది. మండల కేంద్రంతో పాటు మండలంలోని పొన్నాలపల్లి, నాగంపేట, దమ్మన్నపేట, గోరంటాల, గజసింగవరం, మల్లారెడ్డిపేట తదితర పలు గ్రామాలలో ఈదురు గాలులు, భారిగా కురిసిన వడగళ్ల వానతో అపార నష్టం వాటిల్లింది. మేడికాయ మోతాదులో కురిసిన వడగళ్ల వాన వంద ఎకరాల్లో వరి చేలు నేలకొరిగాయి. పొట్టకొచ్చిన వరిచేలు నీటిపాలయ్యాయి. కొన్ని పంటపొలాలు ఇప్పటివరకే పొట్ట దశకు రాగా, మరికొన్ని పంట పొలాలు ఇప్పుడిప్పుడే పొట్టకు వస్తుండి భారిగా కురిసిన వడగళ్ల వర్షానికి పంటపొలాలు అక్కరకు రాకుండా పోయాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. దాదాపు మండల వ్యాప్తంగా రెండు వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లుగా తెలుస్తుంది. వందల ఎకరాల్లో వడగళ్ల వర్షానికి కాళి గొలలే మిగిలాయి. పొట్టకు వచ్చిన వరి గింజలు అంతా నేల రాలిపోయింది. పలు గ్రామాల్లో ఆదివారం నేలకొరిగిన పంటపొలాలు, నేలరాలిన వరిచేలను చూసి రైతులు కంట తడిపెట్టారు. వేల రూపాయల పెట్టుబడి పెట్టి రాత్రింభవళ్లు కష్టపడితే గింజ కూడా చేతికి వచ్చే అవకాశం లేకుండా పోయిందని పలువురు రైతులు ఆవేదన వక్తంచేశారు. భారిగా వీచిన ఈదురు గాలులు, వడగళ్ల వర్షానికి మామిడి తోటలలోని మామిడికాయలు నేలరాలాయి. గత సంవత్సరం ఏప్రిల్ మాసంలో ఇదే తిరున మండలంలో వడగళ్ల వర్షం కురిసి చేతికి వచ్చిన వందల ఎకరాల పంటపొలాలు నీటిపాలయ్యాయి. అప్పట్లో మండలంలో జరిగిన పంట నష్టానికి ఏ రైతును కదిల్చిన కంటతడి పెట్టారు. జరిగిన పంట నష్టాన్ని ప్రాంత నాయకులు,అధికారులు పరిశీలించడంతో పాటు, జరిగిన పంట నష్టంపై అధికారులచే సర్వే సైతం నిర్వహించారు. జరిగిన పంట నష్టంపై రైతులకు నష్టపరిహారం అందిస్తామని అప్పట్లో నాయకులు చెప్పిన మాటలు నేటికి నీటి మూటలుగానే మిగిలాయి. గతంలో విధంగా కాకుండా అధికారులు, ప్రాంత నాయకులు ఇప్పుడు జరిగిన పంట నష్టంపై సమగ్ర సర్వే నిర్వహించి జరిగిన పంట నష్టానికి నష్టపరిహారం అందించి, నష్టపోయిన వారిని ఆదుకోవాలని ప్రాంత రైతులు కోరుతున్నారు.

## రాజన్నను దర్శించుకున్న జిల్లా అసిస్టెంట్ సెషన్ జడ్జి



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ రాజన్న క్షేత్రాన్ని కుటుంబ సమేతంగా రాజన్న సిరిసిల్ల జిల్లా అసిస్టెంట్ సెషన్ జడ్జి శ్రీలేఖ ఆదివారం దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో జిల్లా అసిస్టెంట్ సెషన్ జడ్జి శ్రీలేఖకు ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించారు. ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట ప్రొటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఉన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో సోమవారం రోజున ట్రాఫిక్ ఆంక్షలు ఉన్న కారణంగా నేడు 18న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## సింగరేణి ఆర్జీ 2ను సందర్శించిన అడిషనల్ కోల్ సెక్రటరీ, సిఅండ్ఎండి



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాను అడిషనల్ కోల్ సెక్రటరీ విస్మితా తేజ్ ఐఆర్ఎస్, సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం ఐఆర్ఎస్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓసిపి సిహెచ్‌పిని పరిశీలించారు. ఓసిపి సిహెచ్‌పి నుంచి బొగ్గు రవాణా జరుగుతున్న ఫ్రీ వెబిన్ వ్యాగన్ లోడింగ్ సిస్టమ్‌ను పరిశీలించి, రోజుకు ఎన్ని ర్యాక్స్ లోడింగ్ జరుగుతున్నాయని, త్వరతిగతిన బొగ్గు రవాణా, వెమెంట్ విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో చేపట్టబోయే ప్రణాళికల, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు కంపెనీ చేపడుతున్న ప్రణాళికలు, రక్షణ పట్ల తీసుకుంటున్న జాగ్రత్త చర్యలు, కంపెనీలో చేపడుతున్న నూతన సాంకేతికత, రానున్న రోజుల్లో కంపెనీలో చేపడుతున్న నూతన ఆవిష్కరణలు, తదితర విషయాలను అడిషనల్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ కోల్‌కు సింగరేణి సిఅండ్ఎండి వివరించారు. వేసవిలో బొగ్గు అవసరాల దృష్ట్యా బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు. వారి వెంట డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్‌పా ఎన్‌వికె శ్రీనివాస్, ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ, జిఎం ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, ఎస్ఇ సిహెచ్‌పి సదానందం, సీనియర్ సెక్యూరిటీ అధికారులు వీరారెడ్డి, షరీఫ్ మహమ్మద్ తదితరులున్నారు.

## ప్రజావాణి తాత్కాలికంగా రద్దు

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** పార్లమేంట్ ఎన్నికల షెడ్యుల్ విడుదల అయినందున జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యుల్ విడుదల అయినందున జిల్లా అధికారులు ఎన్నికల విధులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ప్రకియా ముగిసే వరకు ప్రజావాణి తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని అన్నారు.

# ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు నిర్వహించాలి

- రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి
- ఏప్రిల్ 15 వరకు కొత్త ఓటు నమోదుకు అవకాశం
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి



**సిరిసిల్ల బ్యూరో, మార్చి 17, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి కోరారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్ఐసీ హాల్‌లో ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఓటు నమోదు చేసుకుకోవాలంటే ఎవరు ఆందోళన చెందవద్దని ఏప్రిల్ 15వ తేది వరకు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాలో ఎవరిదైనా ఓటు హక్కు లేకపోతే సంబందిత బూత్ లెవల్ ఎలక్టోరోల్ ఏజెంట్ రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, సి విజిల్, 1950 నెంబర్, ఎన్జీఎస్పీకి వచ్చే ఫిర్యాదులకు సత్వర స్పందన అందిస్తామని తెలిపారు. ఎవరైనా ఓటర్లను ప్రభావితం చేసేవిదంగా, ప్రలోభపెట్టే విదంగా చేస్తే సి విజిల్ అప్లికేషన్‌లో పిర్యాదు చేయవచ్చున్నారు. ఫిర్యాదు చేసిన వంద నిమిషాల్లో ఫిర్యాదును పరిశీలించి, విచారణ చేసి పరిష్కారం చూపిస్తామని కలెక్టర్ తెలిపారు. అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో ప్రకటనలు ఇచేచ విషయంలో జిల్లా సమీకృత కార్యాలయంలో డిపిఆర్ఓ నేతృత్వంలో ఏర్పాటైన ఎంసిఎంసికి సమాచారం ఇవ్వాలని దాని అనుమతితో పబ్లిష్ చేసుకోవచ్చని సూచించారు. కరపత్రాలు, పోస్టర్లపై ఖచ్చితంగా ముద్రించిన వారిపేరు, పోన్ నంబర్ ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

### - సోషల్ మీడియా విషయంలో జాగ్రత్తగా ఉండాలి
### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు, యువత సోషల్ మీడియా వినియోగం విషయంలో జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు, చిత్రాలు షేర్ చేయవద్దన్నారు. అనవసర మెసెజ్‌లు పెట్టి ఇబ్బందులకు గురి కావద్దన్నారు. యువత కేసులపాలై జీవితాలు నాశనం చేసుకోవద్దని పెర్కొన్నారు. కేసులు అయితే వారి భవిష్యత్తు కూడ ఎంతో ఇబ్బంది అవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖిమ్యానాయక్ సిరిసిల్ల, వేములవాడ ఆర్‌డిఓలు రాజేశ్వర్, రమేష్, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు ప్రణాళికతోనే ప్రశాంతంగా ఎన్నికలు

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ముందస్తు ప్రణాళికతోనే ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించవచ్చని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రాబోయే జనరల్ ఎన్నికల చట్టాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించి అవగాహన కల్పించేందుకు కమిషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఎన్నికల శిక్షణసమావేశం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రానున్న జనరల్ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాటు చేయాలని, దానికి అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని సిపి అన్నారు. అధికారులంతా నిఎన్నికల నియమావళికి లోబడి పని చేయాల్సి ఉంటుందని, ఎన్నికల డ్యూటీ చేస్తున్నటువంటి అధికారులు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌లో గల అంశాలపై, ఎన్నికల బందోబస్తు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, సిబ్బంది మోహరింపు, కేంద్ర బలగాలతో సమన్వయం తదితర అన్ని అంశాలపై పోలీసు అధికారులకు స్పష్టత ఉండాలని అన్నారు. దానికి అనుగుణంగా అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. రాబోయే ఎన్నిలకు సంబంధించి పోలీసు అధికారులకు ఎన్నికల నియమావళి పట్ల ఎటువంటి అవగాహన రాహిత్యం లేకుండా, వారికి గల పలు సందేహాలను నివృత్తి చేసేందుకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రెండు జిల్లాలకు సంబంధించిన, ఎసిపిలు, సిఐలు, ఎలక్షన్ సెల్ సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.